జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | సోమవారం 27 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ముంచుకొస్తున్న 'మొంథా'

- 3 రోజుల పాటు భారీ వర్షాలు, ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్
- తుపాను ప్రభావంతో రాష్ట్రంలో రేపటి 3 రోజుల పాటు భారీ వర్షాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక
- రాగల 12 గంటల్లో తుపానుగా మారే అవకాశం
- వచ్చే 24 గంటల్లో రాష్ట్రంలోని నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం



**అమరావతి**

మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్రంలో రేపటి నుంచి మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడనున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం శాస్త్రవేత్త కరుణ్ సాగర్ వెల్లడించారు. ఎల్లుండి కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమపై తుఫాను ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా తుఫాను తీరం దాటే సమయంలో సుమారు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వేస్తాయని అలలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. తుపాను కారణంగా సోమవారం కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు కరుణ్ సాగర్ చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నంద్యాల, - మిగతా3లో



## నేడు ఈసీ ప్రెస్‌మీట్

- దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'పై కీలక ప్రకటన!
- తొలిదశలో భాగంగా 10-15 రాష్ట్రాల్లో 'ఎస్ఐఆర్' నిర్వహణపై ప్రకటన చేసే అవకాశం
- వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలు ఈ జాబితాలో ఉన్నట్లు సమాచారం

### ఏపీకి'మొంథా'ముప్పు..

# పార్టీ క్యాడర్‌ను అప్రమత్తం చేసిన వైఎస్ జగన్



మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు

అవసరమైన సహాయ, పునరావాస చర్యల్లో పాల్గొనాలని పిలుపు

**తాడేపల్లి**

రాష్ట్రానికి మొంథా తుపాను ముప్పు ముంచుకొస్తుంది. మొంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన మోహన్‌రెడ్డి పార్టీ క్యాడర్‌ను అప్రమత్తం చేశారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన సహాయ, పునరావాస చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 28న తలపెట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసన ర్యాలీలు వాయిదా వేశారు. నవంబర్ 4 న ర్యాలీలను నిర్వహించాలని పేర్కొన్నారు.



## మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ

- లొంగిపోయిన మరో 21 మంది మావోలు
- ఆయుధాలతో సహా లొంగిపోయిన మావోయిస్టుల్లో నాలుగు మంది డివిజన్ స్థాయి కమాండర్లు, తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు

# ప్రైవేట్ ట్రావెల్స్‌పై రవాణా శాఖ కొరడా

- 361 బస్సులపై కేసులు, 40 సీజ్
- కర్నూలు బస్సు ప్రమాదం నేపథ్యంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన రవాణా శాఖ
- ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేయని బస్సులకు భారీగా జరిమానా
- 83 బస్సులపై కేసులు నమోదు.. అత్యవసర ద్వారాలు లేని 11 బస్సులపై కేసులు నమోదు
- ఆర్టీసీ బస్సులకు పెరిగిన డిమాండ్




**కర్నూలు**

కర్నూలు బస్సు ప్రమాదం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రెండోరోజూ ఆర్టీఏ తనిఖీలు విస్తృతం చేశారు. నిబంధనలు పాటించని ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై రవాణాశాఖ అధికారులు కొరడా ఝులిపించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించి 361 బస్సులపై కేసులు నమోదు చేశారు. మరో 40 బస్సులను సీజ్ చేశారు. 63 బస్సుల్లో సీటింగ్ మార్పులు జరిగినట్లు గుర్తించారు. ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేయని బస్సులకు భారీగా జరిమానా విధించారు. 83 బస్సులపై కేసులు నమోదు చేశారు. అత్యవసర ద్వారాలు లేని 11 బస్సులపై కేసులు నమోదు చేశారు. రక్షణ వ్యవస్థ లేని 14 బస్సులను గుర్తించారు. అనుమతి లేకుండా గూడ్స్, పార్సిళ్లను తీసుకెళ్లే 11 బస్సులపై జరిమానా విధించారు. నంద్యాల జిల్లాలో అత్యధికంగా 66, ఎన్టీఆర్ జిల్లాలో 42, పల్నాడు జిల్లాలో 36, ప్రకాశం జిల్లాలో 34, తిరుపతి జిల్లాలో 25, అన్నమయ్య జిల్లాలో 21, కర్నూలు జిల్లాలో 14, చిత్తూరు జిల్లాలో 8, ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు అయ్యాయి. పోలీసులు, రవాణాశాఖ అధికారులు సంయుక్తంగా తిరుపతిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను విస్తృతంగా తనిఖీ చేసి నిబంధనలు పాటించని 13 బస్సులను సీజ్? చేశారు. ప్రయాణికుల భద్రత విషయంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని, నిబంధనలు - మిగతా3లో

# తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి

- అధికార యంత్రాంగం అప్రమత్తం: సీఎం చంద్రబాబు
- మొంథా తుపాన్ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది.
- "రాష్ట్రవ్యాప్తంగా 27 వేల సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశాం
- విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలి
- జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశాం
- రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, 757 క్రేన్లు అందుబాటులో ఉంచాం



# ముంచుకొస్తున్న 'మొంథా'

-మొదటిపేజీ తరువాయి

కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయినట్లు చెప్పారు. కర్నూలు, అనంతపురం, సత్యసాయి జిలాలకు ఎల్లో అలర్ట్ జారీ అయినట్లు వెల్లడించారు.

: బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం మరింత బలపడుతోంది. గడిచిన 6 గంటల్లో గంటకు 5 కి.మీ వేగంతో కదులుతోంది. విశాఖకు దక్షిణ ఆగ్నేయంగా 820 కి.మీ, కాకినాడకు ఆగ్నేయంగా 810 కి.మీ దూరంలో తీవ్ర వాయుగుండం ఉన్నట్టు విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు చెబుతున్నారు. రాగల 12 గంటల్లో ఇది తుపానుగా మారే అవకాశం ఉందని ప్రకటించారు.

ఇవాళ రాత్రి నుంచి తీరం వెంబడి గాలుల తీవ్రత పెరిగింది. గంటకు 35 నుంచి 55 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి. సోమవారం గాలుల తీవ్రత 55 నుంచి 75 కి.మీ వరకు పెరుగుతుందని భావిస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి. రేపు, ఎల్లుండి చాలా జిల్లాలకు ఇప్పటికే వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది.

తీవ్ర వాయుగుండం తుపానుగా మారిన తర్వాత ఉత్తర వాయవ్యదిశగా పయనించి, మరింత బలపడి తీవ్ర తుపానుగా మారి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మచిలీపట్నం- కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశముందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో ఒకటో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. విశాఖ వాతావరణ కేంద్రం, భారత వాతావరణ కేంద్రం ఇచ్చిన సమాచారంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది.

మూడు జిల్లాల్లో ఆకస్మిక వరదలు : వచ్చే 24 గంటల్లో రాష్ట్రంలోని నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. ఈ మూడు జిల్లాల్లో 20 సెం.మీ.కు మించి వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. అలాగే తుపాను దృష్ట్యా పలు జిల్లాల్లో విపత్తు బృందాల మోహరించాయి. సహాయక చర్యల కోసం 9 ఎస్డీఆర్ఎఫ్, 7 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. తుపాను దృష్ట్యా జిల్లాలకు టీఆర్-27 కింద నిధులు మంజూరు అయ్యాయి. టీఆర్-27 నిధులతో సహాయ శిబిరాలు, తాగునీరు, ఆహారం ఏర్పాట్లు చేశారు. అలాగే నిధులతో ఆరోగ్య శిబిరాల నిర్వహణ, రోడ్లు, మౌలిక



సౌకర్యాల కల్పిస్తున్నారు.

**మొంథా ముప్పుతో సన్నద్ధమైన యంత్రాంగం**

రాష్ట్రం వైపు ముంచుకొస్తున్న మొంథా తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధమైంది. సీఎం చంద్రబాబు ఆదేశంతో అప్రమత్తమైన మంత్రులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. పలు జిల్లాల్లో ముందస్తు చర్యల్లో భాగంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. మొంథా తుపాను 28న అర్ధరాత్రి కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు చెప్పినట్లు ఏపీ హోం మంత్రి అనిత తెలిపారు. దీనిపై గత నాలుగు రోజులుగా సీఎం చంద్రబాబు అప్రమత్తం చేస్తున్నారన్నారు. తుపాను నేపథ్యంలో అప్రమత్తతపై విపత్తుల నిర్వహణ శాఖ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. 100కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్న తరుణంలో అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

**రంగంలోకి 6 ఎన్డీఆర్ఎఫ్, 13 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు**

భారీ హోర్డింగ్‌లను ముందుగానే తొలగిస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకున్నామన్నారు. సాధ్యమైనంత వరకు ఆస్తినష్టం తగ్గించే విధంగా చూస్తున్నామన్నారు. సాంకేతికతను వినియోగించుకుంటూ తుపాను సహాయక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. 6 ఎన్డీఆర్ఎఫ్, 13 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. కోస్తా జిల్లాలన్నింటిపైనా తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందని, కాకినాడ పరిధిలోని 6 మండలాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అవసరమైతే ప్రజలను తరలించేందుకు హెలికాప్టర్లను కూడా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కృష్ణా జిల్లాలో మొంథా తుపాను ప్రభావం ముందుగానే కనబడుతోంది. తుపాను ప్రభావంతో మచిలీపట్నం మంగినపూడి వద్ద సముద్రం అల్లకల్లోలంగా మారింది. అలలు పెద్దఎత్తున ఎగసిపడుతున్నాయి. సముద్రం ముందుకు రావడంతో తీరంలో అలజడి రేగింది. బీచ్‌లో వ్యాపార దుకాణాలను అలలు ముంచెత్తాయి. తుపాను దృష్ట్యా బీచ్‌లోకి ఎవరూ వెళ్లకుండా మెరైన్ పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. కార్తిక మాసం సందర్భంగా సముద్ర స్నానాల కోసం వస్తున్న వారిని పోలీసులు లోనికి అనుమతించడం లేదు. జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో మండలస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

# తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి

**అమరావతి:** మొంథా తుపాన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతోపాటు ఉన్నతాధికారులందరూ అన్ని శాఖల సమన్వయంతో పనిచేసేలా సన్నద్ధం చేశామని చెప్పారు. జిల్లాలకు అవసరమైన నిధులు అందుబాటులో ఉంచి.. ప్రత్యేక అధికారులను నియమించామని వివరించారు. విద్యుత్, తాగునీరు, రవాణా సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే వర్షం తీవ్రత, తుపాన్ ప్రభావానికి సంబంధించిన సమాచారాన్ని నేరుగా ప్రజలకు పంపడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. అధికార యంత్రాంగానికి, ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలకు సీఎం చంద్రబాబు సూచించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి.. అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి మొంథా తుఫాన్‌గా మారే అవకాశం ఉందని అమరావతిలోని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని.. అలాగే బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. తుపాన్ కారణంగా సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లాలకు ప్రత్యేక అధికారులను ఇప్పటికే ప్రభుత్వం నియమించింది. ఇక అక్టోబర్ 30వ తేదీ వరకు ప్రభుత్వ ఉద్యోగులు సెలవులను రద్దు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. తుపాన్ కారణంగా ఎవరికి ఎటువంటి సమస్య ఎదురైనా.. సహాయం కోసం కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని ప్రజలకు



ప్రభుత్వం సూచించింది. మూడు రోజుల వరకు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని తీర ప్రాంత ప్రజలను ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు.

**కార్తీక మాసం.. సముద్ర స్నానం..**

కార్తీక మాసం నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో సముద్ర స్నానాలు ఆచరిస్తారు. ఈ తుపాన్ ప్రభావం కారణంగా.. సముద్రంలో అలల తీవ్రత అధికంగా ఉంటుంది. దాంతో ప్రమాదం పొంచి ఉందని.. సముద్ర స్నానాలు చేయవద్దని ప్రజలకు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

**మొంథా తుఫాన్.. కంట్రోల్ రూమ్ నెంబర్లు ఇవే**

కోస్తా జిల్లాలను మొంథా తుఫాన్ అతలాకుతలం చేయనుందని ఇప్పటికే రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ తుఫాన్ కారణంగా సముద్రం అల్లకల్లోలంగా మారనుందని.. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ల వద్దని హెచ్చరించింది. అవసరం అయితేనే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచించింది. అలాగే విపత్తుల నిర్వహణ సంస్థ స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం.. గడిచిన 6 గంటల్లో గంటకు 5 కి. మీ వేగంతో కదులుతొందని తెలిపారు. మరో 12 గంటల్లో నైరుతి, పశ్చిమ - మధ్య బంగాళాఖాతంలో ఇది తుఫానుగా బలపడుతుందని చెప్పారు. మంగళవారం ఉదయానికి ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతానికి చెన్నైకి 770 కి. మీ, విశాఖపట్నానికి 820 కి. మీ, కాకినాడకి 810 కి. మీ దూరంలో కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. రేపు అంటే సోమవారం కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పు గోదావరి జిల్లాలతోపాటు ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. ఎల్లుండి నుంచి అంటే.. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ వర్ష ప్రభావంతో.. బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని.. ఇంట్లోనే సురక్షితంగా ఉండాలంటూ ప్రజలకు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

కంట్రోల్ రూమ్ నెంబర్లు ఇవే..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ నెంబర్లు: 112, 1070, 1800 425 0101
శ్రీకాకుళం: 08942-240557
విజయనగరం: 08922-236947
విశాఖపట్నం: 0891-2590102/100
అనకాపల్లి: 089242-22888
కాకినాడ: 0884-2356801
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ: 08856-293104
పశ్చిమ గోదావరి: 08816-299181
కృష్ణ: 08672- 252572
బాపట్ల: 08643-220226
ప్రకాశం: 9849764896
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు: 0861-2331261, 7995576699
తిరుపతి: 0877- 2236007

## 12 బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు సొంత భవనాలు

**అమరావతి :** నగరం నడిబొడ్డున కంటే.. నగర శివారులలో సువిశాల ప్రాంతంలో ఇల్లు కట్టుకునేందుకే ఎక్కువ మంది ఇష్టపడతారు. ఎందుకంటే నగరంలో కాలుష్యం.. ట్రాఫిక్ ఇబ్బందులు.. ఇతరత్రా సమస్యలు ఉంటాయి. అయితే అలాగని నగర శివారు ప్రాంతం కూడా ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుంది అన్న నమ్మకం ఉంటుంది. కానీ ఇప్పటికే ఉన్న నగరం నడిబొడ్డున ఉండే సమస్యలు.. నగర శివారు ప్రాంతం అభివృద్ధి చెందినప్పుడు ఉండవు. ఎందుకంటే పక్కా ప్రణాళికతోనే మనం ఇల్లు కట్టుకుంటాం కాబట్టి. ఇప్పుడు అమరావతి పరిస్థితి అదే. ప్రపంచ నగరాల్లోనే హైదరాబాద్ కు గుర్తింపు ఉంది. కానీ ఆ నగరానికి ఆక్రమణలు, మూసీ నది ప్రక్షాళనలు వంటి సమస్యలు ఉన్నాయి. వాటికే లక్ష కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని అంచనా. కానీ అదే లక్ష కోట్ల రూపాయల ఖర్చుతో అమరావతి నిర్మాణం జరుగుతోంది. అది కూడా వందేళ్ళ ముందుచూపు ప్రణాళికతో. కాదనలేని సత్యం కూడా. ప్రపంచస్థాయి ప్రమాణాలతో అమరావతి నిర్మితం అయితే భారతదేశంలో అది గుర్తింపు గల నగరంగా మిగులుతుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి కాదుఅమరావతి రాజధానిలో నవ నగరాలు నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. చంద్రబాబు ఆలోచన కూడా. అయితే ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు లక్ష్యానికి అడ్డుపడలేదు. ఎందుకంటే మూడు రాజధానులను ప్రకటించారే కానీ.. విశాఖలో పాలన రాజధానిగా అడుగుపెట్టలేకపోయారు. ఓ 500 కోట్ల రూపాయలతో రుషికొండను గుండు కొట్టించి భారీ భవంతులు నిర్మించారు. కానీ రివర్స్ టెండరింగ్ పేరుతో అమరావతి నిర్మాణ పనులు తానే ప్రారంభించి ఉంటే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు వచ్చి ఉండేవి కాదు. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి ఇప్పటికీ ఒక వాదనలు వినిపిస్తున్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్‌పై రవాణా శాఖ కొరడా

-మొదటిపేజీ తరువాయి

ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. నెల్లూరు జిల్లాలో 2 బృందాలు ఏర్పడిన రవాణా అధికారులు ప్రైవేటు బస్సుల తనిఖీ చేపట్టారు. నగరంలోని అయ్యప్పగుడి, కోవూరు జాతీయ రహదారిపై తనిఖీలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న బస్సులను సీజ్ చేశారు. శనివారం నిర్వహించిన తనిఖీల్లో 16 బస్సులు సీజ్ చేయగా, ఆదివారం మరో 3 బస్సులను రవాణా శాఖ అధికారులు సీజ్ చేశారు.

సీటింగ్‌కు అనుమతి తీసుకొని స్లీపర్‌గా: తాడేపల్లి వద్ద రవాణా శాఖ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ప్రైవేటు ట్రావెల్స్ యజమానులు స్లీపర్ బస్సుల్లో తీసుకుంటున్న ప్రమాద నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అత్యవసర ద్వారాలు, అగ్ని నివారణ పరికరాలు ఉన్నాయా లేదా పరిశీలించారు. పార్సిల్ సర్వీసులు అనుమతిస్తున్న బస్సులకు జరిమానా విధిస్తున్నట్లు అధికారులు వివరించారు. అగ్నిప్రమాదం జరిగితే ఎలా తప్పించుకోవాలో ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. విశాఖ మధురవాడ పరిసర ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ప్రైవేటు బస్సులను తనిఖీలు చేశారు. సీటింగ్‌కు అనుమతి తీసుకొని స్లీపర్‌గా మార్చిన బస్సులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రవాణా శాఖ అధికారి బీ. రాజారావు తెలిపారు. మధురవాడ ప్రాంతంలో 4 బస్సులను సీజ్ చేసినట్లు వివరించారు. సరైన పత్రాలు లేని బస్సులకు రూ.9 లక్షల వరకు జరిమానా విధించినట్లు వెల్లడించారు.

**ఆర్టీసీ బస్సులకు పెరిగిన డిమాండ్**

మరోవైపు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై రాష్ట్రవ్యాప్తంగా రవాణాశాఖ తనిఖీలు కొనసాగుతున్న నేపథ్యంలో పలువురు ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు బస్సులను రోడ్డెక్కించడం లేదు. రెండు రోజులుగా వందలాది ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను పార్కింగ్ ప్రాంతాలకే పరిమితం చేశారు. కొన్ని ట్రావెల్స్ బస్సులు మాత్రమే నడుస్తున్నా వాటిలో ప్రయాణించేందుకు ప్రయాణికులు జంకుతున్నారు. కర్నూలు వద్ద బస్సు ప్రమాద దుర్ఘటనతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాల వైపు వెళ్లడం లేదు. ఫలితంగా ఆన్‌లైన్ రిజర్వేషన్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల సీట్లన్నీ ఖాళీగా కనిపించాయి. హైదరాబాద్ సహా పలు ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు రద్దీగా మారాయి. ప్రయాణికులతో విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ కిటకిటలాడింది. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే 200కు పైగా బస్సు సర్వీసుల్లో సీట్లన్నీ నిండిపోయాయి. దీంతో పలు ప్రాంతాలకు అదనపు సర్వీసులు ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు.

## తాడోపేడోకు సిద్ధమైన చిన్ని

**విజయవాడ :** విజయవాడ పార్లమెంటు సభ్యుడికి, తిరువూరు నియోజకవర్గం టీడీపీ నేతకు అసలు ఎప్పుడూ వివాదాలే నడుస్తున్నాయి. గతంలోనూ విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని, అప్పటి టీడీపీ ఇన్ ఛార్జి దేవదత్ కు మధ్య పొసగలేదు. ఇప్పుడు కూడా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ కు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదం పీక్స్ కు చేరుకున్నాయి. ఇద్దరూ తొలిసారిగా చట్ట సభల్లో అడుగుపెట్టిన వారే. కొలికపూడి శ్రీనివాస్ అమరావతి ఉద్యమంలో రైతుల పక్షాన నిలబడి ఒక పథకం ప్రకారం సామాజికవర్గం నేతగా పాపులర్ అయి తిరువూరు టిక్కెట్ దక్కించుకున్నారు. అలాగే కేశినేని చిన్ని కూడాతన సోదరుడు కేశినేని నానితో విభేదించి టీడీపీలో కీలకంగా మారి విజయవాడ పార్లమెంటు స్థానాన్ని దక్కించుకున్నారు.అయితే గత కొన్నాళ్ల నుంచి తిరువూరులో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యేగా వార్ నడుస్తుంది. ఏ రేంజ్ లో అంటే వేర్వేరు కార్యక్రమాలను ఎవరికి వారే నిర్వహిస్తున్నారు. అయితే కొలికపూడి వరసగా తిరువూరులో వివాదాల్లో చిక్కుకోవడంతో పార్టీ నాయకత్వం అక్కడి బాధ్యతలను చక్కబెట్టే పనిని కేశినేని చిన్నికి అప్పగించింది. అప్పటి నుంచి కొలికపూడి శ్రీనివాస్ నియోజకవర్గంలో నామమాత్రంగానే మారారు. నామినేటెడ్ పదవుల నుంచి, పార్టీ పదవుల వరకూ కేశినేని చిన్ని చెప్పిన వారికే దక్కుతున్నాయి. ఇది కొలికపూడి శ్రీనివాస్ ఆగ్రహానికి కారణమయింది. అయితే నిన్న ఇద్దరూ వేర్వేరు కార్యక్రమాలకు తిరువూరులో నిర్వహించడంతో మరింత వివాదానికి దారితీసింది కొలికపూడి శ్రీనివాస్ ఏకంగా కేశినేని చిన్నిపై సంచలన ఆరోపణలు చేశారు. గత ఎన్నికల సమయంలో కేశినేని చిన్ని తన నుంచి ఐదు కోట్లు డిమాండ్ చేశారని, సీటు కావాలంటే కోట్లు ఇవ్వాల్సిందేనని షరతు పెట్టారని సోషల్ మీడియా వేదికగా కొలికపూడి శ్రీనివాస్ ఆరోపించారు. తాను ఐదుకోట్ల రూపాయలను దశల వారీగా చిన్నికి అందించినట్లు వాట్సాప్ లో బ్యాంక్ స్టేట్ మెంట్ ను కూడా బయటపెట్టారు. తాను ఎవరెవరెవరికి ఎంత ఇచ్చారో కూడా క్లియర్ గా కొలికపూడి శ్రీనివాస్ చెప్పడంతో వివాదం రచ్చ కెక్కినట్లయింది. తెలుగుదేశం పార్టీలో ఇది హాట్ టాపిక్ గా మారింది. గతంలోనే కొలికపూడి శ్రీనివాస్ అనేక వివాదాల్లో చిక్కుకున్నప్పుడు సాక్షాత్తూ చంద్రబాబు పిలిచి మందలించారన్న వార్తలొచ్చారు... కొలికపూడికి అంత ఆర్థికస్థోమత లేదని, కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కేశినేని చిన్ని అంటున్నారు. కొలికపూడి శ్రీనివాస్ పై మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన తిరువూరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేతలు ఆయనపై హైకమాండ్ కు ఫిర్యాదు చేశారు. క్రమశిక్షణ సంఘం ఎదుటకు కూడా కొలికపూడి శ్రీనివాస్ హాజరై వివరణ ఇచ్చారు. ఇక వివాదానికి ఫుల్ స్టాప్ పడిందనుకుంటున్న తరుణంలో తాజాగా జరిగిన రచ్చ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా తయారయింది. దీంతో పార్టీ నాయకత్వం నేడు పార్టీ కేంద్ర కార్యాలయానికి రావాలని కొలికపూడి శ్రీనివాస్ ను ఆదేశించింది. అయితే చంద్రబాబు ఆదేశాలతో పల్లా శ్రీనివాసరావు పార్టీ కార్యాలయానికి రావద్దని తెలిపారు. చంద్రబాబు విదేశీ పర్యటన వచ్చిన తర్వాత ఈ పంచాయతీపై స్వయంగా చంద్రబాబు దృష్టి పెట్టనున్నారు. మొత్తం మీద తేలేదేందంటే కొలికపూడి తాడోపేడో తేల్చుకోవడానికే సిద్ధమయినట్లు కనిపిస్తుంది.

## ఆ 3 జిల్లాల్లో రియల్ బూమ్

**విశాఖపట్టణం :** ఏపీలో పారిశ్రామిక రంగం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ పెట్టుబడులలో ఎక్కువ భాగం ఉత్తరాంధ్ర జిల్లాలు.. అందులోనూ విశాఖ కేంద్రంగా తరలివెళ్తున్నాయి. డేటా సెంటర్లతో పాటుగా ఐటీ సంస్థలు, టూరిజం రంగాలలోనూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంతో పాటుగా అనకాపల్లి జిల్లా, విజయనగరం జిల్లాల్లోనూ రియల్ ఎస్టేట్ పుంజుకుంటున్నట్లు రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి.పారిశ్రామిక రంగ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహకాలు, తక్కువ ధరకే భూకేటాయింపులతో అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించే పనిలో పడింది. అలాగే ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. అయితే ఎక్కువ పెట్టుబడులకు, కంపెనీలకు గమ్యస్థానంగా విశాఖ నిలుస్తోంది. సాగర తీరం విశాఖపట్నంలో ఇప్పటికే పలు కంపెనీలు నెలకొల్పి ఉండటం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా విశాఖను నిర్మించే ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉండటంతో ఏపీలో పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా విశాఖపట్నం నిలుస్తోంది. పలు డేటా సెంటర్లు, ఐటీ సంస్థలు, ఇన్ ఫ్రా రంగం, ఎనర్జీ కంపెనీల రానుండటంతో విశాఖలో రియల్ ఎస్టేట్ బూమ్ వస్తోంది.మరోవైపు తూర్పు తీరంలో డేటా స్టోరేజ్, టెక్నాలజీ రంగాలలో మేజర్ హబ్‌గా విశాఖపట్నం రూపాంతరం చెందుతోంది. గూగుల్ అనుబంధ సంస్థ అయిన రైడెన్ ఇన్ఫోటెక్ విశాఖలో డేటా సెంటర్ నిర్మిస్తోంది. విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతంలోని తర్లువాడ, అడవివరం, రాంబిల్లిలలో ఉన్న మూడు క్యాంపస్‌లలో ఒక గిగావాట్ డేటా సెంటర్ క్లస్టర్‌ను నిర్మించడానికి గూగుల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందం ప్రకారం గూగుల్ విశాఖ డేటా సెంటర్ కోసం రూ.87,520 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీనిని వచ్చే ఐదేళ్లలో లక్షా 33 వేల కోట్లకు పెంచనున్నారు.సిఫీ టెక్నాలజీస్ కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. సిఫీ ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు మంత్రి నారా లోకేష్ ఇటీవల శంకుస్థాపన చేశారు. మరోవైపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే.. కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని.. ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాలను విస్తరించే అవకాశాన్ని కల్పిస్తుందని భావిస్తున్నారు. భారతదేశంతో పాటు సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయిలాండ్ వంటి దేశాల మధ్య వేగవంతమైన డేటా ప్రాసెసింగ్‌కు అవకాశం ఉంటుందంటున్నారు.మరోవైపు మెటా సంస్థ కూడా తన అండర్ సీకేబుల్ ప్రాజెక్ట్ వాటర్‌వర్త్ కోసం విశాఖపట్నంను ల్యాండింగ్ సైట్‌గా ఎంచుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. విశాఖపట్నంలో 1 గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

# మరో ప్రైవేటు స్లీపర్ బస్సులో మంటలు.. తప్పిన పెను ప్రమాదం



**లక్నో:** యూపీకి చెందిన ఓ ప్రైవేటు బస్సుకు పెను ప్రమాదం తప్పింది. డబుల్ డెక్కర్ ఏసీ స్లీపర్ బస్సులో మంటలు వ్యాపించినప్పటికీ డ్రైవర్ అప్రమత్తతో పెను ప్రమాదం తప్పింది. ఆదివారం(అక్టోబర్ 26వ తేదీ) ఉదయం ఆగ్రా-లక్నో ఎక్స్‌ప్రెస్ వేపై వెళుతున్న సమయంలో ఓ ఏసీ స్లీపర్ బస్సు టైర్ల కింద నుంచి మంటలు చెలరేగాయి. దీన్ని గమనించిన డ్రైవర్.. వెంటనే బస్సును ఆపేసి ప్రయాణికుల్ని కిందకు దించేశాడు. అదే సమయంలో పోలీసులకు, అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకుని మంటల్ని అదుపు చేశారు. డ్రైవర్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం కానీ, గాయాల బారిన పడటం కానీ జరగలేదన్నారు. ఈ ఘటన ఢిల్లీ నుంచి లక్నో మీదుగా గోండా వస్తున్న సమయంలో జరిగినట్లు తెలిపారు. ఆ సమయంలో 39 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. టోల్ ప్లాజాకు 500 మీటర్ల దూరంగా ఉండగా బస్సులో మంటలు వ్యాపించినట్లు పేర్కొన్నారు. బస్సు టైర్ల కింద నుంచి మంటలు రావడంతో దాన్ని రోడ్డుపైనే నిలిపేసిన డ్రైవర్ జగత్ సింగ్ చాలా చాక్యంగా వ్యవహరించినట్లు పోలీసులు ప్రశంసించారు. ఈ ప్రమాదం కారణంగా ఎక్స్‌ప్రెస్ వేపై చాలా సేపు ట్రాఫిక్ స్తంభించిందని, బస్సును అక్కడ నుంచి తొలగించిన తర్వాత ట్రాఫిక్ మళ్లీ యథావిధికి వచ్చినట్లు పేర్కొన్నారు పోలీసులు.

# మణిపూర్‌లో పలు ఇళ్లు దగ్ధం

## సరిహద్దు దాటి మంటలు ఆర్పిన మయన్మార్ అగ్నిమాపక సిబ్బంది





**ఇంఫాల్:** సరిహద్దు ప్రాంతంలో పలు ఇళ్లు దగ్ధమయ్యాయి. మంటలు మరింతగా వ్యాపించడంతో ఫైర్ సిబ్బందికి కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో మయన్మార్ అగ్నిమాపక సిబ్బంది సరిహద్దులు దాటి వచ్చారు. మంటలు ఆర్పేందుకు సహకరించారు. భారత్, మయన్మార్ సరిహద్దు సమీపంలో ఉన్న మణిపూర్‌లోని టెంగ్నౌపాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం మోరే నగరంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ముస్లిం బస్తీలో పది ఇళ్లు దగ్ధమయ్యాయి. మంటలు, పొగలు దట్టంగా వ్యాపించాయి. కాగా, మణిపూర్ రాష్ట్ర అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, కమాండోలు, అస్సాం రైఫిల్స్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. స్థానికులతో కలిసి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే మంటలు మరింతగా వ్యాపించడాన్ని మయన్మార్ అగ్నిమాపక దళం సిబ్బంది గమనించారు. అగ్నిమాపక వాహనాలతో అంతర్జాతీయ సరిహద్దు దాటి మోరే చేరుకున్నారు. దగ్ధమవుతున్న ఇళ్ల మంటలను అదుపు చేసేందుకు సహకరించారు. మరోవైపు మయన్మార్ అగ్నిమాపక సిబ్బంది సహకారాన్ని మణిపూర్ పోలీస్ అధికారి కొనియాడారు. ఆ దేశ ఫైర్ బృందాలు సకాలంలో చేరుకోకపోతే పరిస్థితి చాలా దారుణంగా ఉండేదని అన్నారు. ఇలా ఆకస్మికంగా సరిహద్దులు దాటి సహకరించడం అరుదైన సంఘటన అని పేర్కొన్నారు. అగ్ని ప్రమాద బాధితులను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు చెప్పారు. ఈ భారీ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆస్తి నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు వివరించారు. కాగా, ఇండో-మయన్మార్ ఫ్రెండ్‌షిప్ గేట్ వెంబడి ఉన్న మోరే నగరం ఇరు దేశాల మధ్య కీలకమైన వాణిజ్య కేంద్రం. అయితే కరోనా మహమ్మారి, మయన్మార్‌లో నెలకొన్న అశాంతి కారణంగా 2020 మార్చి నుంచి అక్కడ వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోయాయి.

# స్వేచ్ఛా వాణిజ్యం బలోపేతం



**కౌలాలంపూర్/న్యూఢిల్లీ:** ఇష్టారీతిగా వ్యవహరిస్తూ అన్ని దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల సుత్తితో మోదుతున్న వేళ ఆసియాన్ దేశాలతో బంధంపై భారత్ దృష్టి సారించింది. ఆసియాన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం బలోపేతమే లక్ష్యంగా భారత్ ముందుకెళ్తుందని ప్రధాని మోదీ ప్రకటించారు. అనిశ్చిత పరిస్థితుల్లోనూ ప్రపంచ సుస్థిరతకు, ప్రగతికి భారత్-ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం శక్తివంతమైన పునాదిగా మారుతోందని మోదీ వ్యాఖ్యానించారు. మలేసియాలోని కౌలాలంపూర్ నగరంలో ఆదివారం ప్రా రంభమైన ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో మోదీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ శాంతిభద్రతలకు ఉగ్రవాదం పెను ముప్పుగా పరిణమించిందని, దీనిని ఎదుర్కొనేందుకు అందరం సమైక్యంగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందని మోదీ అన్నారు. ఆసియాన్-ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్(ఏఐటీఐజీఏ)ను వీలైనంత త్వరగా సమీక్షించాలని మోదీ అభిలషించారు. మోదీ ప్రసంగ వివరాలను తర్వాత భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. "ఏఐటీఐజీఏ ఒప్పందం 15 ఏళ్ల క్రితం అమల్లోకి వచ్చింది. ఇప్పుడు భారత్%-%ఆసియాన్ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు బలోపేతమైతే ఇరు దేశాల ప్రజలు ఎంతో ప్రయోజనం పొందుతారు. ప్రాంతీయ సహకారం సైతం ఇనుమడిస్తుంది"అని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా ఆసియాన్, భారత్‌ల ఆర్థిక ప్రగతికి బాటలువేసే కీలకమైన సుస్థిర పర్యాటకంపై ఇరువర్గాలు ఒక ప్రకటన విడుదలచేశాయి. "ఇండో%-%పసిఫిక్‌లో ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య(ఆసియాన్) కూటమికి భారత్ గట్టి మద్దతు దారుగా నిలుస్తోంది. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం (2026%-%2030) అమలు కోసం ఆసియాన్%-%భారత్ ప్లాన్ ఆఫ్ యాక్షన్‌కు మద్దతు పలుకుతున్నాం. త్వరలో రెండో ఆసియాన్%-%భారత్ రక్షణ మంత్రుల సమావేశం, రెండో ఆసియాన్%-%భారత్ నౌకావిన్యాసాలు జరుపుదాం"అని మోదీ అన్నారు.

### నాలుగో వంతు మనమే

"విశ్వమానవాళిలో నాలుగో వంతు జనాభాకు భారత్, ఆసియాన్ దేశాలే ప్రాతినిధ్యంవహిస్తున్నాయి. జనాభాను మాత్రమే కాదు మనం అత్యంత చరిత్రాత్మకమైన ఒప్పందాలు, విలువల బంధాలతో పెనవేసుకుపోయా. గ్లోబల్ సౌత్‌లో మనం కలిసి ముందడుగువేస్తున్నాం. కేవలం వాణిజ్య భాగస్వాములం కాదు సాంస్కృతిక సహచరులం. భారత్ అవలంభిస్తున్న యాక్ట్ ఈస్ట్ పాలసీకి ఆసియాన్ అనేది పునాదిరాయి. ఆసియాన్ లక్ష్యాలకు, ఇండో%-%పసిఫిక్ విషయంలో ఆసియాన్ వైఖరికి భారత్ ఎల్లవేళలా పూర్తిస్థాయిలో మద్దతు పలుకుతోంది. ఒడిదుడుకుల కాలంలోనూ భారత్-ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం అనేది సుస్థిరాభివృద్ధిని కొనసాగించింది. ఈ బలమైన బంధమే యావత్ ప్రపంచ సుస్థిరాభివృద్ధి, ప్రగతికి కొత్త అంకురార్పణ చేస్తోంది. భారత్, ఆసియాన్ రెండూ విద్య, పర్యాటకం, శాస్త్రసాంకేతిక, ఆరోగ్య, శుద్ధ ఇంధనం, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో మరింత బలమైన పరస్పర సహకారాన్ని పెంపొందించుకుంటున్నాయి. ఇకమీదట సైతం సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించుకునేందుకు కలిసి పనిచేస్తాం. భారత, ఆసియాన్ ప్రజల మధ్య సత్సంబంధాలను పెంచుతాం. ఇందుకోసం భుజం భుజం కలిపి పనిచేసేందుకు భారత్ కట్టుబడి ఉంది. ఆసియాన్ పవర్ గ్రిడ్ కార్యక్రమం కోసం 400 నిపుణులకు పునరుత్పాదక ఇంధన రంగంలో శిక్షణనిప్పిస్తాం "అని మోదీ అన్నారు.

### సవాళ్లు ఎదురవుతున్నా..

అంతర్జాతీయంగా సవాళ్లు ఎదురవుతున్నా డిజిటల్ సమ్మిళిత వృద్ధి, ఆహార భద్రత, సరకు రవాణా గొలుసు వంటి అంశాల్లో ఆసియాన్ దేశాలు సమష్టిగా పోరాడుతూ ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు ఇతివృత్తమైన 'సమ్మిళిత సుస్థిరత'భావనను శిఖరాగ్రాలపై నిలిపాయి. ఆసియాన్ దేశాల ప్రాధాన్యతలను మద్దతు పలుకుతూనే ఆసియాన్ దేశాలను ఇలాగే సమష్టిగా కలిపి ఉంచేందుకు భారత్ కృషిచేస్తుంది. ఆపత్కాలంలో ఆసియాన్ దేశాలను ఆదుకునేందుకు భారత్ సదా ఆపన్నహస్తం అందించింది. మనవతా సాయం, విపత్తు సాయం, సముద్రయాన భద్రత, సాగరసంబంధ వాణిజ్యాభివృద్ధికి భారత్ అండగా నిలబడుతుంది. 2026 ఏడాదిని 'ఆసియాన్%-%భారత్ సముద్ర సహకార సంవత్సరం'గా ప్రకటిస్తున్నాం"అని మోదీ చెప్పారు.

# రష్యా అమ్ములపొదిలో సరికొత్త అస్త్రం.. 'బూరెవెస్ట్‌నిక్' పరిధి అపరిమితం

రష్యా అమ్ములపొదిలో మరో సరికొత్త అస్త్రం వచ్చి చేరింది. అణుశక్తితో నడిచే 'బూరెవెస్ట్‌నిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. అపరిమితమైన పరిధి కలిగిన ఈ క్షిపణి మోహరింపు కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని సాయుధ దళాలను ఆదేశించారు. కాగా రష్యా సైన్యం ఇటీవల 'అణు' విన్యాసాలు నిర్వహించింది. పుతిన్ ఆ విన్యాసాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రష్యా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, ఇతర సైనిక కమాండర్లతో ఆయన సమావేశమై మాట్లాడారు. పరీక్షల సమయంలో 'బూరెవెస్ట్‌నిక్' క్రూయిజ్ క్షిపణి 15 గంటలపాటు గాల్లోనే ఉందని, 14 వేల కిలోమీటర్లు ప్రయాణించిందని సైనికాధికారులు ఆయనకు తెలిపారు. అంతకుముందు సైనిక ఉన్నతాధికారులతో పుతిన్ భేటీ అయ్యారు. రష్యా సాయుధ బలగాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ జనరల్ వాలెరీ గెరాసిమోవ్ నేతృత్వంలోని కమాండర్లతో సంభాషించారు. సుమారు 10 వేల మందికిపైగా ఉక్రెయిన్ సైనికులను తాము చుట్టుముట్టామని గెరాసిమోవ్ తెలిపారు. 31 బెటాలియన్లతో కూడిన ఉక్రెయిన్ సాయుధ దళాల బృందాన్ని తాము అడ్డుకున్నామని చెప్పారు.



# కంచాలమ్మ గండి చెరువు అభివృద్ధి పనులు ముమ్మరం

**మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి గారి ఆదేశాలతో అర్చన విద్యాసంస్థల అధినేత డా. పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి పర్యవేక్షణలో ముమ్మరంగా పనులు...**



**అన్నమయ్య జిల్లా, రాయచోటి (అక్టోబర్26)** రాయచోటి పట్టణ శివార్లలోని ఎగువ అబ్బవరం వద్ద ఉన్న కంచాలమ్మ గండి చెరువులో సాగునీరు అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో అభివృద్ధి, మరమ్మత్తు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, అర్చన విద్యాసంస్థల అధినేత డా. పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇరిగేషన్ విభాగం డీఈ చెంగల్ రాయుడు, ఏఈ బాబు పర్యవేక్షణలో చెరువు కట్ట మరమ్మత్తు, మొరవ పనులు, దెబ్బతిన్న కాలువలు, తూములు పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. గత నాలుగైదు రోజులుగా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పనుల పురోగతిని పరిశీలిస్తున్నారు.

### ప్రతి ఎకరాకు సాగునీరు...రైతుల ముఖంలో చిరునవ్వు

రాయచోటి నియోజకవర్గానికి జీవనాడిగా నిలిచిన ఈ చెరువు నుంచి ప్రవహించే 6 ప్రధాన కాలువల క్రింద సుమారు 450 ఎకరాల ఆయకట్టు విస్తరించి ఉంది. ప్రతి ఎకరాకు సాగునీరు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని మదన మోహన్ రెడ్డి, అధికారులు తెలిపారు. చెరువును కేవలం నీటి నిల్వ కేంద్రంగా కాకుండా, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుందర ప్రదేశంగా తీర్చిదిద్దే దిశగా కూడా పనులు సాగుతున్నాయన్నారు.గతంలో అధిక వర్షాలు రావడం వల్ల చెరువు కట్ట బలహీనపడగా, మొరవ పగుళ్ల కారణంగా నీరు నిల్వ కాలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఆక్రమించబడిన కాలువలను సైతం పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకురావడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత అని తెలిపారు. పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల పట్ల ప్రత్యేక దృష్టి: డా. పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ చెరువు ద్వారా సాగు, త్రాగునీటి అవసరాలు తీర్చడమే కాకుండా, పేద రైతులకు జీవనాధారం లభించాలి అన్నదే మా సంకల్పమన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల ప్రయోజనం కోసం ఈ పనులు వేగవంతం చేస్తున్నాం" అన్నారు.ప్రస్తుతం చెరువులోకి వరదనీరు సమృద్ధిగా చేరడంతో, రైతులు వచ్చే వానాకాలంలో పంటల సాగుకు సిద్ధమవుతున్నారు. రాయచోటి పట్టణంలో కొత్తపేట రామాపురం వరకు అక్రమణ లు తొలగించడానికి కంకణం కట్టుకున్నామని,ఆక్రమించిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మదనమోహన్ రెడ్డి తో పాటు ఆయుకట్టుదారుల కమిటీ సభ్యులు రామకృష్ణారెడ్డి,వాసుదేవ రెడ్డి,వెంకట్రామిరెడ్డి,రామకృష్ణ,రామాంజులు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, ఓబుల్ రెడ్డి, సాధురాజారెడ్డి, గంగిరెడ్డి, వెంకట రమణ, నాగయ్య, రాయచోటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ..

రాయ్‌పూర్: మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ. ఆదివారం మరో 21 మంది మావోలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బస్తర్ రేంజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లొంగిపోయిన మావోయిస్టులు కేశ్‌కాల్ డివిజన్ కుమారి, కిస్కోడా ఏరియా కమిటీ మావోయిస్టులని.. లొంగిపోయిన వారిలో కేశ్‌కాల్ డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేష్, మావోయిస్టులు కుయెమారి/కిస్కోడో ఏరియా కమిటీ, కేశ్కల్ డివిజన్ (నార్త్ సబ్ జోనల్ బ్యూరో)కు చెందినవారు. వీరిలో డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేశ్ ఉన్నారు. ఆయుధాలతో సహా లొంగిపోయిన మావోయిస్టుల్లో నాలుగు మంది డివిజన్ స్థాయి కమాండర్లు, తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు ,ఎనిమిది మంది పార్టీ సభ్యులుగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇక 21 మంది మావోయిస్టుల్లో 13 మంది మహిళలు, ఎనిమిది మంది పురుషులున్నారు. లొంగిపోయిన మావోయిస్టులు మూడు ఏకే-47 రైఫిళ్లు,నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, ఆరోనంబర్ 303 రైఫిళ్లు, రెండు సింగిల్ షాట్ రైఫిళ్లు, ఒక బీజీఎల్ ఆయుధాన్ని సరెండర్ చేసినట్లు బస్తర్‌రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పీ సుందర్‌రాజ్ వెల్లడించారు.

## నేడు ఈసీ ప్రెస్‌మీట్..

బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఈ నెల 27న సాయంత్రం 4.45 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించింది. తొలిదశలో భాగంగా 10-15 రాష్ట్రాల్లో 'ఎస్ఐఆర్' నిర్వహణపై సోమవారం ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలు ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. 'ఎస్ఐఆర్' కార్యక్రమానికి రాష్ట్రాల సీఈవోలు సన్నద్ధం కావాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. దిల్లీలో నిర్వహించిన సీఈవోల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఈ మేరకు సూచనలు జారీ చేశారు. 'ఎస్ఐఆర్'పై అనుమానాలను నివృత్తి చేశారు. అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో పరిస్థితులను తెలుసుకున్నారు. దేశంలోని చాలావరకు రాష్ట్రాలు 2002-04 మధ్యకాలంలో ఓటరు జాబితాల సమగ్ర సవరణ చేపట్టాయి. నకిలీ ఓటర్లను తొలగించడంతోపాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. బిహార్‌లో ఎన్నికలకు ముందు ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. అయితే.. బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఎన్నికల సంఘానికి ఉందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలని సూచించింది.

## బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. తొలి దశ ఎన్నికల కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్లతో కూడిన జాబితాను ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలకు చోటు కల్పించింది. పార్టీ తరఫున ప్రచారం చేయనున్న ప్రముఖులలో కన్హయ్య కుమార్, స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ (రాజేష్ రంజన్) కూడా ఉన్నారు. వీరితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, భూపేష్ బఘేల్, సచిన్ పైలట్, రణ్‌దీప్ సుర్జేవాలా, సయ్యద్ నసీర్ హుస్సేన్ వంటి కీలక నేతలు బిహార్‌లో ప్రచారం నిర్వహించనున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, దిగ్విజయ్ సింగ్, అధిర్ రంజన్ చౌదరి, మీరా కుమార్, తారిఖ్ అన్వర్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. బీహార్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి కృష్ణ అల్లవారపు, పీసీసీ అధ్యక్షుడు రాజేష్ రామ్, సీనియర్ నేతలు గౌరవ్ గొగోయ్, మహమ్మద్ జావేద్, అఖిలేశ్ ప్రసాద్ సింగ్ వంటి స్థానిక నేతలకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు భాగస్వాములుగా ఉన్న 'ఇండియా' కూటమి, తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## జేడీయూలో 'రెబల్స్' ట్రబుల్

బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ అధికార జేడీయూకు రెబల్స్ వ్యవహారం తలనొప్పిగా మారింది. పార్టీకి చెందిన పలువురు నేతలు ఆయా స్థానాల్లో సొంత కూటమి అభ్యర్థులపైనే పోటీకి దిగారు. దీంతో ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన అధిష్ఠానం.. రెండు రోజుల వ్యవధిలో 16 మందిపై బహిష్కరణ వేటు వేసింది. ఓ సిట్టింగ్ ఎమ్మెల్యేతోపాటు ఇద్దరు మాజీ మంత్రులు ఈ జాబితాలో ఉన్నారు. భాగల్‌పుర్ జిల్లా గోపాల్‌పుర్ సిట్టింగ్ ఎమ్మెల్యే నరేంద్ర నీరజ్ ఎలియాస్ గోపాల్ మండల్ ఆ స్థానం వరుసగా నాలుగుసార్లు గెలిచారు. అయితే.. ఈసారి పార్టీ తనకు టికెట్ ఇచ్చే అవకాశం లేదని తెలుసుకున్న ఆయన ఇటీవల పట్నాలోని సీఎం నీతీశ్ కుమార్ నివాసం ఎదుట ధర్నాకు దిగారు. చివరకు నిరాశే ఎదురుకావడంతో.. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. మాజీ మంత్రులు శైలేశ్ కుమార్, హిమ్‌రాజ్ సింగ్ సైతం ఆయా స్థానాల నుంచి స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు.

# సగిలేరులో కాలుజారీపడి వ్యక్తి గల్లంతు





**బద్వేల్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం ముత్తుకూరు గ్రామంలో వృద్ధ మహిళ ఆదివారం చనిపోవడంతో అంతిమయాత్ర కు డప్పు వాయించేందుకు పిలిపించగా కార్యక్రమం అనంతరం కాళ్లు కడుక్కునేందుకు సగిలేరులో దిగగా ప్రమాదం చోటు చేసుకుంది. అంత్యక్రియలు నిర్వహించి కాళ్లు కడుక్కోవడానికి వెళ్లిన ప్రభాకర్ కాలు జారి నదిలో పడిపోయాడు. పోలీసుల కథనం మేరకు మండలం లోని ముత్తుకూరు గ్రామానికి ప్రభాకర్ అదే గ్రామానికి చెందిన మహిళ చనిపోవడంతో అంతిమయాత్ర పూర్తయిన తర్వాత ప్రభాకర్ స్నానానికని సగిలేరు నది లో దిగువభాగంలో బండరాళ్లపై నుంచి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలి జారి నీటిలో పడిపోయాడు. సగిలేరులో నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాడు. దీంతో సాయంత్రం కుటుంబ సభ్యులు సగిలేరు నది వద్ద గల్లంతైన ప్రభాకర్ కోసం 2 బోట్లు, మత్స్యకారుల, ఫైర్ సిబ్బంది సహాయంతో బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య ఆదేశాల మేరకు అట్లూరు ఎస్సై రామకృష్ణ వెతుకుతున్నారు. సాయంత్రానికి చీకటి పడటంతో మరుసటి రోజు సోమవారం గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. మృతుడు ప్రభాకర్ కి ఐదు మంది కుమార్తెలు సంతానం కలరని అందులో ఇద్దరికి మహిళలకు వివాహం కాగా ముగ్గురికి వివాహం కానట్లు కుటుంబ సభ్యులు తెలిపారు బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామకృష్ణ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య, తాసిల్దార్ సుబ్బలక్ష్మమ్మ, హెడ్ కానిస్టేబుల్ పుల్లయ్య,ఆర్ఐ రమణ, వీఆర్వోలు దొరబాబు, సుబ్బన్న, మండల నాయకులు అమర్నాథ్ రెడ్డి, మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, పొన్నవోలు సాంబశివారెడ్డి, శ్యామయ్య,మట్లి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు (ఓపెన్ హౌస్) ఆయుధాల ప్రదర్శన కార్యక్రమం ప్రారంభించిన అడిషనల్ ఎస్పీలు





శ్రీ హుస్సేన్ పీరా శ్రీ కృష్ణమోహన్ .

పోలీసులు నిత్యం వినియోగించే ఆయుధాల పై విద్యార్థులకు అవగాహన.

**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 26 కర్నూలు జిల్లాలో** 2 రోజుల పాటు జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం,ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్.పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు ప్రతీ ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సంధర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా గారు మాట్లాడుతూ.పోలీసుల విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థులు విద్యార్థి దశ నుండే అవగాహన కల్గి ఉండటం మంచిదన్నారు. పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు,పరికరాల గురించి కళాశాల,పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణమోహన్ గారు మాట్లాడుతూ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ( 26 అక్టోబర్) , ( 27 అక్టోబర్ ) 2 రోజుల పాటు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి సందర్భంలో ఏ ఆయుధాన్ని వినియోగిస్తారు,వాటి పని తీరు గురించి తెలియజేస్తున్నామన్నారు. ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు. 22 రైఫిల్,410 మస్కెట్,303 రైఫిల్,303 జిఎఫ్ రైఫిల్,303 ఎల్ ఎమ్ జి,762 ఎం.ఎం బార్, 762 ఎం.ఎం ఎస్ ఎల్ ఆర్,762 ఎల్ ఎమ్ జి,5.56 ఎం.ఎం ఇన్సాస్ రైఫిల్,ఏ.కే 47,9 ఎం.ఎం.కార్బైన్,9 ఎం.ఎం ఫిస్టోల్,9 ఎం.ఎం గ్లాక్ ఫిస్టోల్ 380 రివాల్వర్,12 బోర్ పంప్ యాక్షన్ గన్,51 ఎం.ఎం మోటారు,యు.బి.జి.ఎల్,38 ఎమ్ ఎమ్ మల్టీ సెల్ లాంచర్, 303 రైట్ గన్, 1.5 పెడరల్ గ్యాస్ గన్,వి.ఎల్ పిస్టోల్,ట్రాంచెన్ పిస్టోల్,టియర్ స్మోక్ సెల్స్, టియర్ స్మోక్ గ్రానైడ్,ఫైబర్ లాఠీ, గ్రెనైడ్,ప్లాస్టిక్ పెల్లెట్,స్టోన్ గార్డు, హెల్మెట్,బుల్లెట్ ప్రూఫ్ జాకెట్,డే విజన్ బైనాక్యులర్,బాంబు డిటెక్టర్,స్పీడ్ గన్ మెషిన్,ట్రాఫిక్ సిగ్నల్ సైన్ బోర్డ్సు,స్పీడ్ లెజర్ గన్,నాయిస్ పోల్యూషన్ మెషిన్,ఎసి హెల్మెట్,డ్రంకెన్ డ్రైవ్ బ్రీత్ ఎనలైజర్ మెషిన్,బ్యాటెన్ లైట్,కార్ వీల్ లాక్,రెడియం జాకెట్,బాడీవోన్ కెమెరాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్,డ్రోన్ కెమెరాలు,వజ్ర వాహనం,పాల్కన్ బాంబ్ సూట్,మరియు డాగ్ స్క్వాడ్ బృందాలను తదితర ఆయుధాలను ప్రదర్శనలో ఉంచారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు పోతలరాజు,జావేద్,నారాయణ, ఆర్ ఎస్ ఐ లు,పోలీసు సిబ్బంది మరియు నగరంలోని పలు విద్యాసంస్థలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు

# రిషికొండ ప్యాలెస్ ను ప్రజలడబ్బులతో నిర్మించిన జగన్మోహన్ రెడ్డి

రిషికొండ ప్యాలస్ పైన పెట్టిన శ్రద్ధ మెడికల్ కాలేజీ ల పైన పెట్టి ఉంటేఎప్పుడో పూర్తి అయ్యేది

మెడికల్ కాలేజీలు పునాదిల వరకే పరిమితమయ్యాయి ఇప్పుడు వారి తప్పును కప్పి పుచ్చుకునేందుకు వైసిపి నాయకులు కోటి సంతకాలు అనే పేరుతో దొంగ నాటకాలు ఆడుతున్నారు

గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు



**రాయచోటి అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి బ్యూరో అన్నమయ్య జిల్లా)** మెడికల్ కాలేజీలను జగన్మోహన్ రెడ్డి గారు కేవలం పునాది స్థాయిలోనే వదిలేసి ఈరోజు రాష్ట్రమంతట వైసిపి నాయకులు దొంగ నాటకాలు ఆడుతున్నారని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు.ఆదివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పీ పీ పీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం వల్ల నాణ్యమైన ఉచిత వైద్యం అందిస్తే వైసీపీ నాయకులకు ఎందుకింత బాధ పేద విద్యార్థులకు అదనంగా 110 సీట్లు వస్తాయని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు పేదలను దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పీ పీ పీ విధానంతో ఆసుపత్రులు కడితే కేవలం రెండు సంవత్సరముల కాలంలోనే ఆసుపత్రులు పూర్తి అవుతాయని జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన విధానంతో ఆసుపత్రులు కడితే 20 ఏళ్లు పడుతుందని ఖాదర్బాషా తెలిపారు వైసిపి నాయకులు అభివృద్ధికి సహకరించాలి కానీ ఏదో ప్రభుత్వంపై బురద చల్లాలనే కపట కుయుక్తులు మానుకోవాలని హితవు పలికారు చంద్రబాబు గారు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ఒకపక్క పరిశ్రమలు రాష్ట్రానికి స్వచ్ఛందంగా తరలివస్తుంటే కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఎలాగైనా ఏదో ఒకటి బురద చల్లే ప్రయత్నాలు చేయాలని వైసిపి నాయకులు కుట్రలు కుయుక్తులు తో నానా తంటాలు పడుతున్నారని తెలిపారు వైసిపి నాయకులు ఎన్ని చేసినా ప్రజలు వారిని నమ్మేస్థితిలో లేరన్నారు చంద్రబాబు నాయుడు గారి పరిపాలన పై రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి నమ్మకం ఉన్నదని రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే అది కేవలం ఎవరివల్ల కాదని దానికి సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే అని ప్రజలు అందరూ ముక్తకంఠంతో చెబుతున్నారని తెలిపారు ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబశివరెడ్డి శివారెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు నివాసి శివ శంకర్ రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు

పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయం,కర్నూలు

**తేదీ: 26-10-2025**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబరు 26 కర్నూలు పోలీసు కార్యాలయం వారు తెలియజేయబడినదేమనగా, 24-10-2025 న ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నటేకూరు గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలు నివాసి శివశంకర్ అనే వ్యక్తి స్వయంగా జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదానికి సంబంధించిన ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఆర్ఎఫ్ఎస్ఎల్), కర్నూలు తన విశ్లేషణా నివేదికను సమర్పించింది. ఆర్ఎఫ్ఎస్ఎల్ నివేదిక ప్రకారం,మృతుడి విస్సెరా (విస్కీరా) నమూనాలో మద్యం ఆనవాళ్లు ఉన్నట్లు నిర్ధారించబడింది.ఈ నివేదిక ఆధారంగా,ప్రమాదం జరిగిన సమయంలో మృతుడు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు తేలింది.

## ఏది మంచి ప్రభుత్వమో , ఏది ముంచే ప్రభుత్వమో ఇప్పటికైనా గ్రహించండి!

వైఎస్ఆర్ సీపీ స్టేట్ సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి




**రాయచోటి అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి బ్యూరో అన్నమయ్య జిల్లా)** పిల్లలకు జ్వరాలు వస్తే మాది బాధ్యత ఎలా అవుతుంది? నాకు కూడా జ్వరం వచ్చింది , దీనికి ఎవరు బాధ్యత తీసుకుంటారని మంత్రిగారు చెప్పడం ఈ ప్రభుత్వ తీరుకు , బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతుంది..!కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పటివరకు 21 మంది గిరిజన విద్యార్థులు మృతి చెందారు , ఈ ఒక్క నెలలోనే వరుసగా ఆరుగురు విద్యార్థులు మృతి చెందారు.పచ్చకామెర్లకి , వైరల్ జ్వరాలకి చికిత్సలు అందించలేని ఇలాంటి చేతగాని ప్రభుత్వం ప్రజలకు అవసరమా..?వీరికి ఓటు వేసిన ప్రజలు సిగ్గుతో తలదించుకోవాలి కదా...?ఓసారి గతాన్ని నెమరు వేసుకుందాం...కరోనా వంటి ప్రపంచ విపత్తును , దాని వలన సంభవించిన ఆర్థిక నష్టాలను రెండేళ్లపాటు ఎదుర్కొని , మరొకవైపున నాడు నేడు తో బడులను , ఆసుపత్రులను అభివృద్ధి చేసి , వైద్య రంగంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 50 వేల మంది ఉద్యోగ నియామకాలను చేపట్టి , 17 మెడికల్ కాలేజీలకు అనుమతులు తెచ్చి , అందులో ఏడింటిని పూర్తి చేసి , ఆరోగ్యశ్రీ పరిధిని పెంచి.. కరోనా వంటి చికిత్సలను సైతం ఆరోగ్యశ్రీ పరిధిలోనికి తెచ్చి ప్రజలను కన్నబిడ్డల వలె కాపాడుకుంది నాటి జగన్ అన్న ప్రభుత్వం ఇప్పుడు... మీడియా మాయ , సినీ మాయ , ప్రజల అమాయకత్వం , ఈవీఎంల సహకారం తో ఏర్పడిన కూటమి ప్రభుత్వం... మొన్నటికి మొన్న బుడమేరు వరద సమయంలో చేతులు ఎత్తేసింది , ఇప్పుడు పచ్చకామెర్లకు , జ్వరాలకు చికిత్సలు అందించలేక చేతులుఎత్తేసింది అంతటితో ఆగక ఆరోగ్యశ్రీని ఆపేసి , మెడికల్ కాలేజీలను సైతం ప్రైవేటుకు అప్పగిస్తూ , పేద మధ్యతరగతి ప్రజలకు వైద్య విద్యను , వైద్యాన్ని దూరం చేస్తుంది ఈ కార్పొరేట్ కూటమి ముఠా..! ఇలాంటి ప్రభుత్వాలు ప్రజలకు అవసరమా..?ఏది మంచి ప్రభుత్వమో , ఏది ముంచే ప్రభుత్వమో ఇప్పటికైనా గ్రహించండి !కోటి సంతకాల మహా యజ్ఞంలో పాల్గొనండి , కూటమికి బుద్ధి చెప్పండి.,

## ఈనెల 31న ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేద్దాం

కార్పొరేట్ల సేవలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

పనిగంటలు పెంపుకు వ్యతిరేకంగా పోరాడుదాం

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ




**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 26 ప్రజా జ్యోతి బ్యూరో** ఈ నెల 31వ తేదీన ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జిల్లా అంతటా ఏఐటీయూసీ జెండా ఎగురవేసి, సభలు సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు ఆదివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ 105ఏళ్ల క్రితం దేశంలో ఏర్పడిన మొట్ట మొదటి కార్మిక సంఘం, దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సంఘం, బానిస వ్యవస్థకి వ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘం, దేశంలో మౌలిక సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల కోసం, కార్మికుల రక్షణ కోసం పోరాటం చేసిన సంఘం ఏఐటీయూసీ అని తెలిపారు. 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న అన్ని హక్కులను కాలరాసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారశైలి ఉందని , కార్పొరేట్ల సేవలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మునిగి తేలుతున్నాయని ఆరోపించారు. కార్మిక ఓట్లతో గద్దె నెక్కిన ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆరోపించారు8 గంటల పనిదినాలు, 44 కార్మిక చట్టాలు, కార్మిక సంఘం ఏర్పాటు, సమ్మె హక్కు, పారిశ్రామిక వివాదాల చట్టం తదితర అనేక చట్టాలు సాధించుకొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన వీటన్నిటికి తిలోదికాలు ఇచ్చి నాలుగు లేబర్ కోడ్లుఅమలు పరచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలు పాల్పడిందని విమర్శించారు. కార్మిక చట్టాలు సాధించుకోవడం, నాలుగు లేబర్ కోడ్లు ఉపసంహరించేందుకు కోసం పోరాటాలు చేసేందుకు 31వ తేదీన కార్మిక వర్గం ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సెంట్రల్ లేబర్ పాలసీ ఆ నాలుగు లేబర్ కోడ్లను మరింత బలోపేతం చేయడం, కార్పోరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా ఉంది తప్ప కార్మికుల ప్రయోజనాలను ఏమాత్రం కాపాడుకునే విధంగా లేదన్నారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా డ్రాఫ్ట్ ప్రవేశపెట్టడాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం, నాలుగు లేబర్ పాలసీలకు వ్యతిరేకంగా నవంబర్ 26వ తేదీన దేశ వ్యాప్తంగా 12 కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, వివిధ రాష్ట్రాలలో ఉన్న కార్మిక సంఘాలు ఐక్యంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయని, జిల్లాలో కూడా నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్, పట్టణ కార్యదర్శి తిరుమల, జిల్లా సమితి సభ్యులు దేవా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్ర,చిన్నప్ప భువనేశ్వరి, కృష్ణవేణి,ఉమ,రెడ్డప్ప, యశోద తదితరులు పాల్గొన్నారు

# నవంబర్ 3 నుండి మున్సిపల్ కార్మికుల సమ్మె విజయవంతం చేద్దాం

12వ పి. ఆర్. సి ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలి.

ఈనెల 31న ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేద్దాం!!

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కో కన్వీనర్ నేలపాటి శ్రీనివాసులు




**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నవంబర్ 3 నుండి మున్సిపల్ వర్కర్స్ సమ్మె విజయవంతం చేయాలని, సమ్మెకు పట్టణ ప్రజలు సహకరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా కో కన్వీనర్ నేలపాటి శ్రీనివాసులు కోరారు.ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా నేలపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా విధుల్లో మరణించినటువంటి రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను ఔట్సోర్సింగ్ విధానంలో విధుల్లోకి తీసుకోవాలని కోరారు.12వ పి. ఆర్. సి ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలని 2011 నుంచి జనగణన జరగనందున అలాగే ప్రాంతాల విస్తీర్ణం పెరిగినందున ఆయా మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయితీలలో పెరిగిన జనాభా కనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచి కార్మికులకు పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.డైలీ వేస్ కార్మికులను అవుట్ సోర్సింగ్ లోకి తీసుకోవాలని.పర్మినెంట్ కార్మికుల పెండింగ్ బకాయిలు సత్వరం విడుదల చేయాలని కోరారు.ప్రస్తుతం మున్సిపల్ కార్మికుల కు సంబంధించి ఉన్న బ్యాంకు ఖాతాలను బలవంతంగా యాక్సిస్ బ్యాంకు లోకి మార్చొద్దని" అలాగే కార్మికులపై ఒత్తిడి తెస్తున్న మున్సిపల్ కమిషనర్లపై చర్యలు చేపట్టాలని కోరారు.మున్సిపల్ కార్మికులకు ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించి మున్సిపల్ కాలనీలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈనెల 31న ఏఐటీయూసీ 105 ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేద్దామని కార్మికులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కేశవ్ రావు,శేషాద్రి బాబు, హరి, కృష్ణయ్య,రవి, సుజాత, రజినీ,యశోద, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల హామీలును నెరవేర్చక ప్రజలను మోసగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు





కోటి సంతకాలు పేద బతుకుల తలరాతలు

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకే కోటి సంతకాల ఉద్యమం

కార్యకర్తల కు ఏ కష్టం వచ్చినా తోడుగా వుంటాం

జగన్ 2.లో కార్యకర్తలు కు పెద్దపీట

సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామంలో జరిగిన ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులతో జరిగిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి,మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి,మండల నాయకులు గొర్ల రమేష్ రెడ్డి లతో కలసి పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి

**సంబేపల్లి అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)** ఎన్నికల హామీలును నెరవేర్చక ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు మోసాగిస్తున్నారని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం సంబేపల్లె మండలంలోని శెట్టిపల్లె గ్రామంలో జరిగిన ప్రజలు,వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులతో వే నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి,మండల వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు గొర్ల రమేష్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి తదితర నాయకులతో కలసి వైఎస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు 400 హామీలను ఇచ్చారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటాల వల్లనే అమ్మఒడి, ఆటో వాలాలకు ఆర్థిక సహాయం అందించారన్నారు.ప్రజల పక్షాన వైఎస్ఆర్ సీపీ ఎప్పుడూ నిలుస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యంపై వ్యాపారం చేస్తే ఊరుకోం... ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చే ప్రయత్నం ఓ దుర్మార్గ విధానమన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విజన్‌లో భాగంగా స్థాపించబడిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, అనేక పేద కుటుంబాలకు ఆశగా మారాయన్నారు. అలాంటి సంస్థలను ప్రైవేటు వర్గాలకు అప్పగించాలన్న ప్రభుత్వం దురాలోచన చేస్తోందన్నారు. జగన్ హయాంలో శెట్టిపల్లె గ్రామంలో సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధి: రూ 65 కోట్లు శెట్టిపల్లె గ్రామంలో జగన్ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ది రూ 65 కోట్లు మేర లబ్ది జరిగిందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు .అర్హత ఉన్న ప్రతి ఇంటికీ రెండు,మూడు పథకాల లబ్ది పొందారని ఆయన గుర్తుచేసారు.ఈ మాదిరిగా కూటమి పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను మోసగిస్తున్నారన్నారు.ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చగల సామర్థ్యం కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. కోటి సంతకాల ప్రతులను గవర్నర్ కు అందచేస్తాం.. ఈ ప్రభుత్వ తీరును ప్రశ్నించేందుకు, ప్రజల నిబద్ధతను నిరూపించేందుకు, కోటి మంది సంతకాల రూపంలో అభిప్రాయాన్ని గవర్నర్‌కు వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలే నిజమైన తీర్పరిగా నిలవాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ ఉద్యమానికి కర్తవ్యంగా వ్యవహరిస్తోందని చెప్పారు. తన పదవీ కాలంలో ఒక్క మెడికల్ కళాశాల కూడా తీసుకురాలేని చంద్రబాబు నాయుడు, ఇప్పుడు జగనన్న వేసిన బాటను అడ్డుకుంటున్నారన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో రెండు సంవత్సరాలు కోవిడ్ వైరస్‌తో పోరాడుతూ మిగిలిన మూడేళ్లలో 17 కళాశాలలు తెచ్చిన ఘనత జగన్‌కే చెందుతుందన్నారు. ఇది చరిత్రలో నిలిచిపోయే గొప్ప విజయం అని పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీ బలం కార్యకర్తలుకు అన్యాయం జరిగితే సహించేది లేదు పార్టీ కార్యకర్తల పట్ల ఎల్లవేళలా భరోసా ఇచ్చిన శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తల సమస్యల విషయంలో రాజీకి అవకాశమే లేదన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే, పార్టీ పూర్తిగా వారి వెనుక నిలుస్తుందని స్పష్టం చేశారు. పార్టీ కమిటీలను నియామకాలను పూర్తిచేసి, బలోపేతానికి దిశానిర్దేశం చేస్తూ, అన్ని సామాజిక వర్గాల కమిటీలను బలోపేతం చేయాలని, త్వరలోనే వారికి గుర్తింపు కార్డులు అందిస్తామని శ్రీకాంత్ రెడ్డి చెప్పారు. ఆరోగ్యశ్రీ నిర్వీర్యం బీమా కంపెనీలకు లొంగిన ప్రభుత్వం ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా కంపెనీలకు అప్పగిస్తుండడం వల్ల పేదలకు ప్రేమ, సేవాభావంతో కూడిన వైద్యం అందదన్నారు.బీమా కంపెనీలు వారి స్వలాభాల కోసం పాటుపడతారే తప్ప రోగుల గురించి పట్టించుకోక పోవచ్చునని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రూ.2700 కోట్ల బకాయిలు చెల్లించకపోవడంతో నెట్‌వర్క్ ఆసుపత్రులు సేవలు నిలిపివేయడంతో ఉచిత వైద్యసేవలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారన్నారు. అన్ని వ్యవస్థలను ప్రైవేట్ పరం చేసేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారన్నారు. పార్టీని కుటుంబంగా భావించి ముందుకు సాగుదాం శ్రీకాంత్ రెడ్డి పిలుపు కార్యకర్తలతో పేరుపేరునా మాట్లాడిన శ్రీకాంత్ రెడ్డి, వారిలో నిబద్ధత, విశ్వాసం పట్ల హర్షం వ్యక్తం చేశారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబం.కార్యకర్తలు, నాయకుల కష్ట నష్టాలలో తోడుగా వుంటానన్నారు. కలసికట్టుగా పార్టీని మరింత బలోపేతం చేసుకుందామన్నారు. పేదల కోసం, ప్రజల కోసం, న్యాయం కోసం ఈ ఉద్యమం కొనసాగాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన జరుగుతోంది: వైఎస్ఆర్ సీపీ హిందూపురం పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి సమిష్టి కృషితో వైఎస్ఆర్ సిపిని బలోపేతం చేసుకుందామని వైఎస్ఆర్ సీపీ హిందూపురం పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి అన్నారు.జగన్ 2 లో కార్యకర్తలకే అధిక ప్రాధాన్యత ,విలువ ఉంటుందన్నారు. పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ ప్రజా వ్యతిరేకచర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.కూటమి పాలనలో శ్రీకాకుళం నుంచి చిత్తూరు దాకా రాష్ట్రంలో ఎక్కడచూసినా అరాచకాలు, బాలికలు, మహిళలపై అత్యాచారాలు పెరుగు తున్నాయన్నారు .రెడ్ బుక్ పాలన తో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలును ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యకర్తలు, నాయకులతో శ్రీకాంత్ రెడ్డి,రమేష్ రెడ్డి లు ఆత్మీయంగా మమేకం. రచ్చబండ కార్యక్రమాల సందర్భంగా గ్రామాల ప్రజలతోనూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోనూ శ్రీకాంత్ రెడ్డి ఆత్మీయంగామమేకమయ్యారు. పేరుపేరునా పలకరిస్తూ, వారి అభిప్రాయాలను ఆప్యాయంగా ఆలకించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, నాయకులు వివి ప్రతాప్ రెడ్డి,వాసుదేవరెడ్డి, కాకులపల్లె రమణా రెడ్డి, వైఎస్ఆర్ సిపి నియోజక వర్గ లీగల్ సెల్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది ఆర్ శ్రీనివాసులు రెడ్డి,సర్పంచులు వెంకట రమణ నాయక్, అంచల రామచంద్ర, మాజీ ఎంపీటీసీ శివయ్య, వాయల్పాటి ఆనందరెడ్డి, నరసింహా రెడ్డి,ఎంఎస్ నాయుడు, మాజీ డిసిసిబి డైరెక్టర్ బుల్లి వెంకటరమణ, రమణా రెడ్డి,మాజీ కో ఆప్షన్ జాఫర్, జాకీర్, శంకరయ్య నాయుడు,వెంకటేశ్వర రెడ్డి, ఉమా మహేశ్వర నాయుడు, మిరియాల జయానారాయణ రెడ్డి, మహేశ్వర, నాగరాజు, కిషోర్ రెడ్డి, మాధవ నాయుడు, కోట ఆంజనేయులు నాయుడు, అడవికమ్మ పల్లె శ్రీరాములు, దేరంగుల రమేష్,బలరాం, ఏటా సుబ్బరాయుడు, మహేష్ నాయుడు,నాగయ్య నాయుడు, వెంకట రమణ నాయుడు, నరసింహులు, శ్రీనివాసులు,వీరమల్లు,దేవేంద్ర రెడ్డి,మహమ్మద్ బాష, పెంచలయ్య,ఫజిల్,సయ్యద్ బాష,అప్పా నాయక్, నిరంజన్, మహేంద్ర నాయక్, ఆనంద నాయక్, మురళీ నాయక్, దేవలా నాయక్,జయరాం నాయక్,సుధాకర్ నాయక్,బుజ్జి,చంద్రశేఖర్ రెడ్డి,పెద్దిరెడ్డి,రాజేశ్వరరెడ్డి,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు రహదారికి రాహుకాలం.... ఆర్ అండ్ బి అధికారులకు యమగండం....

ఆర్ అండ్ బి అధికారుల అడ్రస్ ఎక్కడ.... ప్రమాదంలో ఉన్న రోడ్డును పట్టించుకునేది ఎవరు....

ఆకులు అడ్డుపెట్టి పొంచి ఉన్న ప్రమాదాన్ని ఆపగలరా.......



**రాపూరు అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు జిల్లా, రాపూరు, చిట్వేల్ ఘాట్ రోడ్ లో భారీ వాహనాలు తిరగడంతో ఒక పెద్ద గొయ్యి ఏర్పడింది.... ఆ గొయ్యి వల్ల ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..సంబంధిత అధికారులు మాత్రం వర్షాకాలం కావడంతో వేడివేడిగా టీ తాగుతూ చలికి వెచ్చటి రగ్గు కప్పుకొని కులాసా కబుర్లు చెప్పుకుంటూ, కుశల ప్రశ్నలు అడుగుతు కాలం గడుపుతున్నారు.ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్డు దెబ్బతినడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది.ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ మార్గం మీద ద్విచక్ర వాహనదారులు, ప్రయాణం చాలా ప్రమాదకరంగా మారింది..... భారీ వాహనాలు, ప్రభుత్వ బస్సులు అనేక మంది ప్రయాణికులు ఈ మార్గం నుండి ప్రయాణిస్తుంటారు. స్థానికులు పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతు పనులు చేపట్టలేదు.... ఆకులు అడ్డుపెట్టి ప్రమాదాన్ని నివారించడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు...... అధికారుల పనితీరు చూసి ప్రజలు పరిహాసంగా నవ్వుతున్నారు.ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా జరిగితే బాధ్యత ఎవరివహిస్తారు అంటూ ప్రజలు సూటి ప్రశ్న వేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇకనైనా నిద్రలో నుంచి మేల్కొని రోడ్డును బాగు చేయాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు.

## వెనుకబడిన ఆలయాలకు పూజా సామాగ్రి పంపిణీ చేసిన దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్



**రుద్రవరం అక్టోబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండలంలోని వివిధ గ్రామాల్లో వెలసినటువంటి ఆలయాల్లో కార్తీక మాసంలో పూజా కార్యక్రమాలు జరగాలని ఉద్దేశంతో దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపుగా రుద్రవరం మండలంలోని 30 దేవాలయాలకు ఆదివారం నాడు ఆయా గ్రామాల్లో గల అర్చకులకు పూజా సామాగ్రి అందజేసినట్లు దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన ఆలయాలలో పూజ నిర్వహించాలని ఉద్దేశంతో దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ తరఫున పంపిణీ చేసినట్లు తెలిపారు. శివునికి, విష్ణుమూర్తికి కార్తీకం ప్రీతికరమైన మాసమన్నారు. ఈ మాసంలో నిత్యం పూజ చేయడం వల్ల చేసిన పాపాలు తొలిగిపోయి కైలాస ప్రాప్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శంకర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## షేక్ నాసిర్ వివాహ వేడుకల్లో పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్..



**పామూరు అక్టోబర్ 26(ప్రజా జ్యోతి న్యూస్)** పామూరు పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్ నందు షేక్ ఖాజారసూల్ (లేట్), షరీఫాబేగం (లేట్) గార్ల కుమారుడు షేక్ నాసిర్ వివాహ మహోత్సవం ఘనంగా, అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు నూతన వరుడు నాసిర్ ను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, “వివాహ బంధం అనేది జీవితంలో ఒక పవిత్రమైన పునాది. పరస్పర గౌరవం, విశ్వాసం, ప్రేమతో సాగిన జీవితమే సంతోషానికి మూలాధారం” అని అన్నారు. అలాగే నూతన దంపతులు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఆనందమయమైన దాంపత్య జీవితం గడపాలని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు.

## మొంథా తుఫాను

**అక్టోబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** “మొంథా” అనే పేరును థాయిలాండ్ ఇచ్చింది మరియు దీని అర్థం “అందమైన పువ్వు” లేదా “సువాసనగల పువ్వు.” ఉష్ణమండల తుఫానులు మరియు తుఫానులకు పేరు పెట్టడానికి ప్రపంచ వాతావరణ సంస్థ యొక్క వ్యవస్థలో భాగంగా దీనిని ఎంపిక చేశారు.



# పోలీసు అమర వీరులకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి...






- విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసుల త్యాగాల స్ఫూర్తిగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకర విషయం...!
- రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన కోవూరు యువతకు అభినందనలు...!
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

**కోవూరు అక్టోబర్ 26(ప్రజా జ్యోతి న్యూస్)** సమాజ రక్షణలో ప్రాణాలర్పించిన పోలీసు అమర వీరులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు ఘన నివాళులు అర్పించారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కోవూరు పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని శాంతి భద్రతల రక్షణలో అశువులు బాసిన పోలీసుల త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ఒక యూనిట్ రక్తంతో ముగ్గురి ప్రాణాలను రక్షించగలమనే సత్యాన్ని మనందరం గుర్తుంచుకోవాలన్నారు. రక్తదానం చేసేందుకు కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ముందుకు వచ్చిన యువతను ఆమె అభినందించారు. పోలీసు అమర వీరుల సంస్మరణార్ధం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేస్తున్న ప్రతి రక్తదాత ఒక ప్రాణదాతగా ఆమె అభివర్ణించారు. రక్తదానం అనేది యాక్సిడెంట్, ప్రసూతి లాంటి సందర్భాలలో ఎక్కడో ఆసుపత్రిలో ప్రాణాపాయ పరిస్థితిలో వున్న వ్యక్తికి ప్రాణం పొసే మహత్తర కార్యమన్నారు. సేవా భావంతో రక్తదానం చేస్తున్న రక్తదాతలు మరెందరికో ప్రేరణ కావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆకాంశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూమర్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, కోవూరు, కొడవలూరు, బుచ్చిరెడ్డి పాళెం సర్కిల్ సి ఐ లు సుధాకర్ రెడ్డి, సురేంద్రబాబు, శ్రీనివాసులు రెడ్డితో పాటు కోవూరు నియోజకవర్గ పరిధిలోని 5 పోలీస్ స్టేషన్ల సిబ్బంది మరియు పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, కోవూరు మండల టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, జెట్టి మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన మేఘనను పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..





దూబగుంట దుర్ఘటన బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కాకర్ల సురేష్ గారు.

మృతుల కుటుంబానికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయం...!

గాయపడిన పాపకు కోలుకునే వరకు నెలవారీ 5 వేలు సహాయం ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

**దూబగుంట అక్టోబర్ 26(ప్రజా జ్యోతి న్యూస్)** ఇటీవల జరిగిన భయంకరమైన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారి చవలమూడి మేఘనను ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు పరామర్శించారు. శనివారం రాత్రి ఆయన స్వయంగా మేఘన స్వగ్రామమైన కలిగిరి మండలం, దూబగుంట గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ఆమె నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులతో మాట్లాడి, మేఘన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజుల క్రితం జరిగిన ఈ దుర్ఘటనలో దూబగుంట గ్రామానికి చెందిన చవలమూడి బాబు (34), మమత (27), మరియు వారి కుమార్తె వైభ (8) దురదృష్టవశాత్తు ఘటన స్థలంలోనే మృతి చెందగా, మరో కుమార్తె మేఘన తీవ్రంగా గాయపడి నెల్లూరు లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. వైద్యులు ఆమె ప్రాణాపాయం నుంచి బయటపడిందని వెల్లడించగా, ప్రస్తుతం గ్రామానికి తీసుకువచ్చి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటోంది. ఈ విషయం తెలిసిన వెంటనే, ఉదయగిరి ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారు వ్యక్తిగతంగా అక్కడికి వెళ్లి పాపను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ, ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబానికి తగిన ఆర్థిక భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సాయం అందజేస్తున్నట్టు, అలాగే పాప పూర్తిగా కోలుకునే వరకు ప్రతి నెలా రూ.5,000 సహాయం అందజేస్తామని తెలిపారు. అంతే కాకుండా ప్రమాదానికి కారణమైన బోర్ వెల్స్ లారీ యజమాని ద్వారా ఇన్సూరెన్స్ క్లైమ్ ప్రాసెస్ చేసి, కుటుంబానికి తగిన పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాప మేఘనను జాగ్రత్తగా చూసుకోవాలని బంధువులకు సూచిస్తూ, ఆమె ఆరోగ్య పరిస్థితిని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# మోంతా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్.



**బాపట్ల అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఈ నెల 27 నుండి బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మోంతా తుఫాను ప్రభావం నేపథ్యంలో జిల్లా అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్‌తో కలిసి రెవిన్యూ, విద్యుత్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, పౌర సరఫరాల వంటి శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రిలీఫ్ సెంటర్లు, పోలీస్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలని, ప్రతి సచివాలయ పరిధిలో జెసిబిలు, ట్రాక్టర్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, జెనరేటర్లు రెడీగా ఉంచాలని సూచించారు. తుఫాన్ సమయంలో గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు సురక్షితంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చౌకదుకాణాల ద్వారా రిలీఫ్ సెంటర్లకు బియ్యం, అవసరమైన వస్తువులు అందుబాటులో ఉంచాలని, తాగునీటి సరఫరా అంతరాయం లేకుండా క్లోరినేషన్ పూర్తి చేయాలని తెలిపారు. మురికినీటి నిల్వలను నివారించేందుకు బ్లీచింగ్ పౌడర్, హైపోక్లోరైట్ ద్రావణం ( ఎం. ఏ. ఓ. సి ఐ ) సొల్యూషన్) వినియోగించాలని సూచించారు. మార్కెట్ శాఖ అధికారులు కూరగాయల సరఫరా కోసం డీసెంట్రలైజ్డ్ రైతు బజార్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో పోలీస్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు ఎప్పుడైనా చర్యలకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. తుఫాన్ ప్రభావం ఉన్న రోజుల్లో కార్తీక మాస స్నానాల కోసం సముద్రతీర ప్రాంతాలకు వెళ్ళకూడదని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్ విజయమ్మ, డి.ఈ.ఓ పురుషోత్తం, డ్వామా పీడీ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ శాఖ పీడీ రాధామాధవి, జివిఎస్‌డబ్ల్యుఎస్ కోఆర్డినేటర్ యశ్వంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## కర్నూలు బస్సు ప్రమాదం ముమ్మాటికి కూటమి తప్పిదమే

– ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే



**అక్టోబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదివారం స్థానిక దొరసానిపల్లెలోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ శుక్రవారం తెల్లవారు జామున బెంగుళూరు –హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిన బస్సు ప్రమాదం ముమ్మాటికి కూటమి ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. ఇందులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆరోపించారు. ఈ కేసులో ఏ1 ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏ2 ఎక్సైజ్ శాఖ మంత్రి, ఏ3 జాతీయ రహదారి పై బెల్ట్ షాపు నిర్వాహకుడు, ఏ4 ఎక్సైజ్ అధికారులు, ఏ5 రవాణా శాఖ అధికారులు, ఏ6 ప్రవేట్ ట్రావెల్స్ యజమాని, ఏ7 బస్సు డ్రైవర్, ఏ8 బైకర్ అని వివరించారు. టిడిపి నాయకుల ధనార్జన కు సహకరించేందుకు బెల్ట్ షాపు లు ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చిన అధికారులు, జాతీయ రహదారి పై సమయపాలన లేకుండా బెల్ట్ షాపు నిర్వాహిస్తే నియంత్రణ లేని ఎక్సైజ్ మంత్రి, ఫిట్నెస్ లేని బస్సును రవాణా కు అనుమతించిన అధికారులు, వీరందరినీ అజమాయిషీ చేయలేని ముఖ్యమంత్రి వీరంతా ఈ ఘటనలో బైకర్ తో పాటు ముద్దాయిలే అన్నారు. ఇంకా ప్రతి రోజు కంటికి కనిపించని ఈ మద్యం హత్యలు మరెన్నో జరుగుతున్నాయని వివరించారు. ఈ విషయంపై డిజిటల్ బుక్ లో పిర్యాదు చేశానని, వైసీపీ అధికారంలోకి రాగానే వీరిని దోషులుగా చేర్చి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కార్తీక మాసోత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యేకు ఆహ్వానం




**అక్టోబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు శ్రీ ఆగస్తేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న కార్తీక మాస ఉత్సవాలకు ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ని ఆహ్వానించిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆలయ కార్వనిర్వాహక అధికారి వెంకటసుబ్బయ్య అలాగే అర్చక స్వాములు సతీష్ మహేష్.

## చింతకొమ్మదిన్నె మండలంలో ఉచిత వైద్య శిబిరాలు విజయవంతం

“ చింతకొమ్మదిన్నె మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం నాడు ఉచిత వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి

నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ వైద్యులు ఈ శిబిరాల్లో సేవలందించారు.



**చింతకొమ్మ దిన్నె మండలం (ప్రజాజ్యోతి) న్యూస్** ఈ శిబిరాలు ఇప్పెంట హరిజనవాడ, రసూల్‌పల్లి హరిజనవాడ, పబ్బాపురం హరిజనవాడ, బుగ్గలపల్లె హరిజనవాడ గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు కొనసాగాయి. స్థానిక ప్రజలు ఉచితంగా ప్రాథమిక వైద్య పరీక్షలు, డెంగ్యూ, మలేరియా వంటి రక్తపరీక్షలు మరియు ఇతర సాధారణ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరాల ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణ ప్రాంత ప్రజలకు సమీపంలోనే నిపుణ వైద్య సేవలు అందించడం, ఆరోగ్య అవగాహన పెంపు, మరియు అవసరమున్న వారికి తక్షణ చికిత్స కల్పించడం. దాదాపు 15 గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందారు. పెద్ద ఆసుపత్రులకు వెళ్లలేని గ్రామీణులు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. నెలకోసారి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే గ్రామ ప్రజలకు మరింత మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. బుగ్గలపల్లెలో జర

## నేత్రదానం ...



**కావలి అక్టోబర్ 26(ప్రజా జ్యోతి న్యూస్)** కావలి పట్టణం వైకుంఠపురంకు చెందిన చలంచర్ల వెంకట రమణ నాగరాజ్ కుమార్ (60) ఆదివారం ఉదయం నెల్లూరు అపోలో ఆసుపత్రి లో చికిత్సపొందుతూ మరణించారు. వీరి నేత్రాలను ఆయన సోదరులు చల్లంచర్ల ఫణీంద్ర కుమార్ మరియు సమీప బంధువు చలంచర్లవెంకట కళ్యాణ్ చక్రవర్తిల ప్రేరణతో, కావలి రెడ్ క్రాస్ సహకారంతో, కుమారుడు చలంచర్లకార్తీక్ అంగీకారంతో నాగరాజ్ కుమార్ గారి నేత్రాలను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేసారు. నాగరాజు కార్నియాలను, ప్రభుత్వ ఆసుపత్రి కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించారు. తరువత నేత్రదానం సర్టిఫికేట్ ని కూడా అందచేసారు. ఈ సందర్బంగా కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగ కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి మాట్లాడుతూ, దివంగత నాగరాజ కుమార్ కుటుంబ సభ్యులు విషాదంలో కూడా సామాజిక బాధ్యతతో నేత్రదానానికి ముందుకు రావడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 151వ నేత్రదానమని ఆమె తెలిపారు.

# రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నాం







పునర్నిర్మాణంతో పురాతన ఆలయాలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నాం

కొండల్లో, అడవుల్లో ఉన్న ఆలయాలను కాపాడుకుంటున్నాం

ప్రతి గుడిలోనూ భగవంతుని ఆరాధన, ధూప దీప నైవేద్యం కోసం రూ.10 వేలు మంజూరు చేస్తున్నాం

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోపాటు ఆలయాల ఆధ్యాత్మిక శోభకు కృషి

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**అనుమసముద్రంపేట, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఆధ్యాత్మికత, ధార్మిక చింతన, సనాతన ధర్మ పరిరక్షణకు చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం అనుముసముద్రంపేట మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో శ్రీ కోదండ రామాలయం భూమి పూజ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ఆనం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. తొలుత 51 లక్షల జల్జీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న వాటర్ ట్యాంకు శంకుస్థాపన చేశారు. 31లక్షలతో సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. అనంతరం భక్తులందరితో కలసి రూ. 1.50 కోట్లతో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులకు కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం దృష్టిలో సుమారు 27 వేల ఆలయాలు ఉన్నాయని, ప్రతి ఆలయంలో కూడా భగవంతుని ఆరాధన, ధూప దీప నైవేద్యాలు సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టామన్నారు.

**ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధికి నిధులు : మంత్రి ఆనం**

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రామ దేవతల ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఒక్కొక్క ఆలయానికి రూ. 5 లక్షలు చొప్పున ఆత్మకూరు నియోజకవర్గంలో 77 గ్రామాలకు రూ. 3.85 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 17 ఆలయాల పునర్నిర్మాణ పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 59 ఆలయాలకు ధూప దీప నైవేద్యం కింద ప్రతి ఆలయానికి రూ. 10వేలు ఆలయ అర్చకుని ఖాతాకు జమ చేస్తున్నట్లు చెప్పారు. టిటిడి శ్రీవాణి నిధులతో గ్రామాల్లో నూతన ఆలయాల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు.

**అడవుల్లో, కొండల్లో ఉన్న ఆలయాలను కాపాడుకుంటున్నాం : మంత్రి ఆనం**

అడవుల్లో, కొండల్లో ఉన్న ఆలయాలను కూడా కాపాడుకోవాలని లక్ష్యంతో ఆ ఆలయాల అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. శ్రీశైలం అడవుల్లో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కమలాపురం నియోజకవర్గంలోని పుష్పగిరి వద్ద పెన్నా నది ఒడ్డున ఉన్న ఎంతో విశిష్టత గల శివ కేశవుల ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. కొండల్లో ఇప్పటివరకు చెంచులు, గిరిజనులు ఆలయాలను కాపాడుకుంటూ వచ్చారని, ఇకనుంచి ప్రభుత్వమే ఆ ఆలయాల బాధ్యతను కూడా తీసుకుంటుందని మంత్రి ఆనం స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ సనాతన ధర్మాన్ని కాపాడటానికి, హిందు మత పరిరక్షణకు, ఆధ్యాత్మికత, భగవంతుని ఆశీస్సులు ప్రతి కుటుంబానికి అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, పలువురు మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలతో వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందాం....



**వరికుంటపాడు అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి కె. సంతోష్)** ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం హైదరాబాద్ రమ్యా గ్రౌండ్స్ లో కోటి సంతకాల స్వీకరణ ను వైసిపి ఐటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముడియాల మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. అనంతరం ముడియాల మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడం వల్ల గిరిజన, పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారన్నారు. అలాగే పేదలకు ఉచితంగా లభించే వైద్య సేవలు నిలిచిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలలు, ఆసుపత్రులు గిరిజన ప్రాంతాలకు చేరువలో ఉండి, వారికి మెరుగైన వైద్య సేవలందించడానికి దోహదపడతాయని తెలిపారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, అవి పేదల ఆరోగ్య భద్రతకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఆ నిర్మాణాలను అడ్డగించే ప్రయత్నం చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం పేదల ఆరోగ్య హక్కును కాలరాయడమేనన్నారు. పేద, గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు మెరుగుపర్చడానికి వైసిపి ఎంతో కృషి చేసిందన్నారు. ఈ కళాశాలలు పేద విద్యార్థులకు ఆశాకిరణాలని, వాటిని ప్రైవేటుపరం చేస్తే, మన పిల్లలు డాక్టర్లు అయ్యే కలలు కలలుగానే మిగిలిపోతాయని తక్షణమే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ వింగ్ జాయింట్ సెక్రెటరీ, చిట్యాల విజయభాస్కర్ రెడ్డి కోసంరెడ్డి సునీల్ రెడ్డి లు పాల్గొన్నారు..

## సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు:( అక్టోబర్ 26 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం దాములూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సొసైటీ చైర్మన్ గా నల్లూరు అప్పారావు, సభ్యులుగా బొడ్డు చిన్నమ్మాయి, షేక్ ముస్తఫా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యాల మేరకు రైతులకు విశేష సేవలందించాలని రాజకీయాలకు అతీతంగా సొసైటీ సభ్యులకు రుణాలు, పథకాలు అందజేయాలని ఎమ్మెల్యే వసంత తెలిపారు. అలాగే త్రిసభ్య కమిటీని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిక్కిలినేని గౌతమి గారి జయంతి సందర్భంగా, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం..









ఉదయగిరి, కలిగిరి పట్టణాల్లో ఉచిత భోజన శిబిరాలు ౹ ప్రజలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**ఉదయగిరి అక్టోబర్ 26(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద మరియు కలిగిరి పట్టణంలోని ఎం.ఆర్.ఓ కార్యాలయం సమీపంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యూ.ఎస్.ఏ అట్లాంటా వాస్తవ్యులు కీ.ఎశే.ఎ మిక్కిలినేని గౌతమి గారి జయంతిని పురస్కరించుకుని, ఆమె జ్ఞాపకార్థంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది. సామాజిక సేవా స్ఫూర్తితో, నిరుపేదలు మరియు అవసరమైన వారికి ఉచిత భోజనం అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పెద్ద సంఖ్యలో ప్రజలు, స్థానికులు, మహిళలు, పిల్లలు పాల్గొని భోజనం స్వీకరించారు. ఈ మహోత్సవానికి గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు ముఖ్య అతిథిగా హాజరై, స్వయంగా భోజనం వడ్డించి, ప్రజలతో కలసి భోజనం చేశారు. ఆయన మాట్లాడుతూ, “ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయి. మిక్కిలినేని గౌతమి గారి జ్ఞాపకార్థం ఇలాంటి సేవలు నిర్వహించడం ఎంతో ప్రశంసనీయమైన విషయం,” అని తెలిపారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం ప్రజలకు సేవచేస్తూ, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మరియు వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## మృతుడు భౌతిక కాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వసంత



**ఇబ్రహీంపట్నం:( అక్టోబర్ 26 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు గ్రామానికి చెందిన ఉప్పులూరి బుజ్జిబాబు కుమారుడు నాని (24) అకస్మాత్తుగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆదివారం దాములూరు గ్రామంలో నాని భౌతిక కాయాన్ని సందర్శించి, ఘనంగా నివాళు లర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతని పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సన్నద్ధం గా ఉండండి

కడప జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్

విపత్తు నేపథ్యం లో ఈ నెల 27,28 వ తేదీలలో జిల్లాలో భారీ వర్షాలు- అధికారులు అప్రమత్తం

లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించండి


పునరావాస కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయండి.

కంట్రోల్ రూమ్ లు 24ఐ7 పనిచేస్తూ..షిఫ్ట్ ల వారీ గా విధులు నిర్వహిస్తూ అప్రమత్తం గా ఉండండి.



**అక్టోబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మొంథా తుఫాన్ విపత్తు నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 27,28 వ తేదీలలోభారీ వర్షాలు కురువనున్నాయని తుఫాన్ ను ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సన్నద్ధం గా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. మొంథా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండలఅధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ..."మొంథా" తుఫాన్ ప్రభావం జిల్లాకు కూడా తగిలే ప్రభావం ఉన్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా సమర్థ వంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తం గా ఉన్నదన్నారు. ఈనెల 27, 28వ తేదీలలో రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు నేపథ్యంలో సమర్థవంతంగా విపత్తు నుఎదుర్కొనేందుకు వివిధ శాఖల వారీ గారూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసే దిశగా పని చేయాలన్నారు. “మొంథా” తుఫాన్ ప్రభావం వల్ల జిల్లా లో ఎక్కడా కూడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయి లోని అధికారులను సమన్వయం చేసుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టే విషయంలో ఆర్డీఓ పూర్తి స్థాయి లో పర్యవేక్షించాలన్నారు. గుర్తించిన పునవాస కేంద్రాలలో మౌలిక వసతులు, త్రాగు నీరు,ఆహార సరఫరా, విద్యుత్,వైద్య సేవలు అందించాలన్నారు. ప్రమాదకర స్థాయిలో వాగులు,వంకలు పొంగే ప్రాంతాల వైపు ప్రజలు వెళ్ల కుండా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలనన్నారు. అలాగే ఎఫెక్ట్ ఏరియాలలో ఉన్న ప్రెగ్నెంట్ మహిళలు, హెల్త్ సమస్యలు ఉన్న వృద్ధులను ముందస్తు చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉండాలనన్నారు. ఈ విపత్తు నేపథ్యం లో పూర్తి స్థాయి లో జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం గా ఉంటూ..జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి,సిబ్బంది సమష్టి కృషితో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. భారీ వర్షాల వలన అన్ని గ్రామాల్లో మంచినీరు, పారిశుధ్యంపై జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వాగులు, వంకలు ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తంగా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పంటలను కాపాడుకునే చర్యలతో పాటు.. చేతికందిన పంట దాన్యాన్ని గోడౌన్లలో భద్రపరుచుకోవాలన్నారు. పశుసంపదను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఆయా మండల తహాశీల్దార్లు, ఎంపీడీవోలు లతో పాటు, సంబందిత శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందిని తుఫాను సహాయక చర్యలకు సిద్ధం గా ఉండాలన్నారు. పీఆర్, ఆర్ బి, గ్రామీణ నీటి పారుదల శాఖ, ట్రాన్స్కో, రెవిన్యూ, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర సహాయ చర్యలను అందించేందుకు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24ఐ 7 పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడమైనదన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 - 246344 ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 - 295990 ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 95028 36762 ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 6301432849 ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 8919134718 ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు,జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,మండల స్పెషల్ అధికారులు, తహాశీల్దారులు కమిషనర్లు, కలెక్టరేట్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ శీలంనేని సాంబశివరావును పరామర్శించిన ఎమ్మెల్యే



**రాయనపాడు:(అక్టోబర్ 26 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శీలంనేని సాంబశివరావును ఆదివారం పరామర్శించారు. ఇటీవల ఆయన గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ రాయనపాడులోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సాంబశివరావును పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు గోడు, బాబుకు పట్టదా”

- రైతు గోడు పట్టని కూటమి ప్రభుత్వం
- వర్షాలతో రైతులు అల్లాడిపోతున్నా చలనం లేదు..!
- పంటలు నీటమునిగి మొలకెత్తినా ఎన్యుమరేషన్ ఊసే లేదు..!

: ప్రభుత్వంపై మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం..!

**నెల్లూరు అక్టోబర్ 26(ప్రజా జ్యోతి న్యూస్)** – నెల్లూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికాకాణి గోవర్ధన్‌రెడ్డి – తూతూమంత్రంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు – మోంథా తుపాన్ పై వ్యవసాయ శాఖతో సీఎం సమీక్ష చేయరా – వ్యవసాయశాఖ మంత్రి ఉన్నాడా లేడా అన్నట్టుంది – తక్షణం ధాన్యం, మొక్కజొన్న, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి – ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డి,నాలుగైదు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతులు అల్లాడిపోతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, పంటలు నీట మునిగి మొలకెత్తినా ఎన్యుమరేషన్ చేయడం లేదని నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మోంథా తుపాన్ ముంచుకొస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేయడం లేదని, అసలీ రాష్ట్రంలో వ్యవసాయశాఖ మంత్రి ఉన్నాడా అనే అనుమానాలు రైతులు వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చంద్రబాబు పాలన చూస్తే రైతులపై పగ సాధిస్తున్నట్టుగా ఉందని, ఆయన ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అతివృష్టి అనావృష్టితో రైతులు నష్టపోవాల్సిందేనని మరోసారి నిరూపితం అయిందని కాకాణి స్పష్టం చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే...– మొక్కుబడిగా ధాన్యం కొనుగోలు సెంటర్లు రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినాలేదు. ప్రతికూల పరిస్థితుల మధ్య రైతులు వ్యవసాయం చేస్తుంటే వారికి అండగా నిలిచి ఆదుకోవాల్సిన ప్రభుత్వం మరింత నష్టపోయేలా వ్యవహరిస్తోంది. విత్తనాలు, యూరియా కొరతతో రైతులు మరింతగా నష్టపోతున్నారు. కనీస మద్దతు ధర కల్పించడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. రైతులు వర్షాలతో పంట నష్టపోయి అల్లాడిపోతుంటే తండ్రీకొడుకులు చంద్రబాబు, లోకేశ్ విదేశాల్లో జల్సాలు చేస్తున్నారు. పెట్టుబడులు పేరు చెప్పి వ్యాపారాలను వృద్ధి చేసుకోవడానికి విదేశాలకు వెళ్లారు. పెట్టుబడులు తెచ్చామని వారు చెప్పేవన్నీ బోగస్ మాటలేనని గతంలో 2014–19 మధ్య తేలిపోయింది. సీఎం చంద్రబాబు మోంథా తుపాన్ ముంచుకొస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేస్తున్నా వ్యవసాయశాఖతో సమీక్ష కూడా చేయడం లేదు. అసలు వ్యవసాయ శాఖ మంత్రి ఎక్కడున్నాడో ఎవరికీ తెలియదు. తూతూమంత్రంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి తర్వాత వాటి ఊసేలేకుండా చేశారు. అధికారుల వద్ద ఉన్న లెక్కల ప్రకారం రైతుల దగ్గర 7 లక్షల టన్నుల ధాన్యం ఉంటే ప్రభుత్వం కొనుగోలు చేసింది కేవలం 10,800 టన్నులు మాత్రమే. రైతుల దగ్గర కనీసం ఒకటిన్నర శాతం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదు. నెల్లూరు జిల్లాలో రైతుల దగ్గరున్న ధాన్యమంతా అమ్ముకున్న తర్వాత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. కొన్నిచోట్ల ఖరీఫ్ పంట కోతలకు వచ్చినా ఇప్పటికీ ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయనేలేదు. – చంద్రబాబు రైతు వ్యతిరేకి అని మరోసారి తేలిపోయింది చంద్రబాబుకి వ్యవసాయం అంటే గిట్టదు, వ్యవసాయానికి వ్యతిరేకం అనేది మరోసారి నిరూపించుకున్నారు. ఎందుకనో రైతుల మీద పగ సాధించినట్టుగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. రైతులు ఉల్లి, టమాట పంటలకు గిట్టుబాటు ధరలు లేవని రోడ్డుపై పారబోస్తుంటే చంద్రబాబు హేళనగా మాట్లాడుతున్నాడు. యూరియా దొరకడం లేదని రైతులు ప్రభుత్వాన్ని నిలదీస్తుంటే రాజకీయాలు చేస్తున్నారని రైతుల్ని బెదిరిస్తున్నాడు. వైయస్సార్సీపీ హయాంలో ఏనాడూ యూరియా, విత్తనాల కొరత అనే మాట కూడా వినిపించలేదు. విత్తనం నుంచి విక్రయం వరకు అడుగడుగునా ఆర్బీకే సెంటర్ల ద్వారా రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం మాది. వైయస్ జగన్‌కి మంచి పేరొస్తుందనే దుర్బుద్ధితో ఆర్బీకే సెంటర్లను నిర్వీర్యం చేశారు. రైతు భరోసా సొమ్ము రూ.40 వేలు ఇవ్వాల్సి ఉంటే కొద్దిమందికి రూ.5 వేలు మాత్రమే ఇచ్చేసి చేతులు దులిపేసుకున్నాడు. ఉచిత పంటల బీమా ఊసే లేదు. ఇన్‌పుట్ సబ్సిడీ గగనమైపోయింది. ఇంతవరకు ఒక్క రూపాయి ఇచ్చిన దాఖలాలు లేవు. చంద్రబాబు అడుగుపెడితే రైతుల పాలిట శాపమేనని మరోసారి నిరూపితమైంది. ప్రతి జిల్లాలోనూ అతివృష్టి లేదా అనావృష్టితో రైతులు నష్టపోతున్నారు. – పత్తి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం .... ఖరీఫ్‌లో వరి తర్వాత రైతులు కాస్త ఆశాజనకంగా పత్తి పంటను సాగు చేస్తే దాని పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 11 లక్షల ఎకరాల్లో సాగైతే ఒక్క కర్నూలు జిల్లాల్లోనే 5.55 లక్షల ఎకరాల్లో సాగైంది. అధికారుల లెక్కల ప్రకారమే 50వేల ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతింది. ఇప్పటికే అధిక వర్షాల కారణంగా ఆగస్టు రెండో వారంలో పూత, పింద రాలిపోగా, సెప్టెంబర్ నాలుగో వారంలో వర్షాలకు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. కనీస మద్దతు ధర రూ.8,110 కాగా మార్కెట్‌లో రూ.4వేల నుంచి రూ.6వేల మధ్య కొనుగోలు చేస్తున్నారు. అక్టోబర్ 1న సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఈ ఏడాది నాలుగో వారం వచ్చినా కొనుగోలు కేంద్రాల ఊసేలేదు. దీంతో కొతకొచ్చిన పంటను తేమ శాతంతో కొర్రీలు వేయడంతో వచ్చినకాడికి తెగనమ్ముకోవాల్సిన దుస్థితి. ఇక పత్తి తర్వాత చెప్పుకోదగ్గ స్థాయిలో మొక్కజొన్న 4 లక్షల ఎకరాల్లో సాగైంది. అధిక వర్షాల వల్ల 40 క్వింటాళ్లు రావాల్సిన దిగుబడి కాస్త 1520 క్వింటాళ్లకే పరిమితమైంది. మరోవైపు కనీస మద్దతు ధర రూ.2,400 కాగా, ప్రస్తుతం దళారీలు రూ.1,600 నుంచి రూ.1,700 మధ్య కొంటున్నారు. ఫలితంగా ఎకరాకు రూ.17,500 వరకు రైతులు నష్టపోవాల్సి వస్తోంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే 12వేల ఎకరాలకు పైగా పంట దెబ్బతింది. – 2.50 లక్షల ఎకరాల్లో పంట నష్టం....గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా 1.50 లక్షల ఎకరాల్లో పంట ముంపుబారిన పడినట్టు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో 2.50 లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిందని తెలుస్తోంది. ఒక్క వరి పంటకు మాత్రమే లక్ష ఎకరాల్లో నష్టం జరిగింది. అత్యధికంగా కర్నూలు, ప్రకాశం, విజయనగరం, కాకినాడ, పల్నాడు జిల్లాల్లో అపార నష్టం వాటిల్లింది. ఇప్పటికీ మోంథా తుపాన్ ముప్పు తొలగనప్పటికీ కూటమి ప్రభుత్వం నిద్ర మత్తు వదలడం లేదు. ఇప్పటికే చాలాచోట్ల పంటలు నీటమునిగి మొలకలెత్తినా రాష్ట్రంలో ఎక్కడా దెబ్బతిన్న పంటలకు ఎన్యుమరేషన్ చేసే కార్యక్రమం జరగడం లేదు. మోంథా తుపాను ప్రభావం వ్యవసాయ, ఉద్యాన పంటలపై తీవ్రంగా ఉంటుందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా వ్యవసాయశాఖలో ఏమాత్రం కదలిక కనిపించడం లేదు. వ్యవసాయ శాఖకు అసలు మంత్రి ఉన్నాడా అనే అనుమానం కలుగుతోంది. కృష్ణా, గోదావరి డెల్టా పరిధిలో ఎక్కువగా సాగయ్యే వరి పంట ప్రస్తుతం కోత దశలో ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రలో వరి పొట్ట దశలో ఉంది. ఈ సమయంలో మోంథా తుపాను తీరం దాటితే కుంభవృష్టి తప్పదని వాతావరణ శాఖ చెబుతోంది. అదే జరిగితే కృష్ణా, గోదావరి డెల్టాలో వరిపంట దాదాపు తుడుచుకుపెట్టుకుపోయే ప్రమాదం ఉంది. గతేడాది మద్దతు ధర లేక 75 కేజీల బస్తాకు రూ.300–రూ.500 వరకు నష్టపోయిన రైతులు ఈసారి అంతకంటే దుర్భర పరిస్థితిని



ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి ఈపాటికే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. లక్ష్యాలు నిర్దేశించుకున్నారే తప్ప ఒక్క కేంద్రం కూడా ప్రారంభించిన దాఖలాలు లేవు. కనీసం ఆ దిశగా కసరత్తు కూడా చేసే ఆనవాళ్లు కనిపించట్లేదు. ఎస్ఎంఎస్ పెడితే చాలు 24 గంటల్లో పంటలు కొనుగోలు చేస్తామని అనుకూల మీడియాలో ప్రచారం చేయించుకోవడం తప్పించి రైతుల బాగోగుల గురించి ఈ ప్రభుత్వం అస్సలు పట్టించుకున్నపాపాన పోవడం లేదు. ఇదే అదనుతో పంట రంగు మారినట్టుగా, తేమ శాతం ఎక్కువగా ఉందనే సాకుతో దళారులు ధర తగ్గించేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మొత్తుకుంటున్నా కూటమి ప్రభుత్వం పట్టనట్టుగా ఉంది. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి పత్తి, మొక్కజొన్నతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలి.– యూరియాను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలి....పరిస్థితులు చూస్తుంటే మళ్లీ ఈ ఏడాది కూడా యూరియా కొరత వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రభుత్వానికి నచ్చినట్టు కాకుండా రైతుల అవసరాల మేరకు యూరియా బస్తాలు పంపిణీ చేసి ఆదుకోవాలి. రేషన్ సరుకులు మాదిరిగా మూడు బస్తాలు ఇస్తామంటే కుదరదు. రైతులు సమృద్ధిగా కొనుగోలు చేసే విధంగా యూరియాను అందుబాటులో ఉంచాలి. లేదంటే చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోతారు. – నకిలీ మద్యం వల్లే కర్నూలు బస్సు ప్రమాదం...కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం ఖచ్చితంగా ప్రభుత్వం చేసిన హత్యగానే భావించాలి. ఒక యువకుడు బెల్ట్ షాపులో నకిలీ మద్యం తాగి డివైడర్‌ను గుద్దుకుని రోడ్డుపై పడి చనిపోతే, ఆ బైకును ఢీకొని ట్రావెల్స్ బస్సుకు మంటలంటుకుని ఘోరప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 20 మందికి పైగా చనిపోయారు. ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లా ఉదయగిరి వాసులు చనిపోయారు. వారి కుటుంబానికి నా సానుభూతిని ప్రకటిస్తున్నా. అయితే ఈ బస్సు ప్రమాదం జరిగిన తీరును చూస్తే గగుర్పొడిచే నిజాలు వెలుగుచూస్తున్నాయి. ఇష్టారాజ్యంగా మద్యం విక్రయించే బెల్ట్ షాపుల్లో మద్యం సేవించిన కారణంగానే ఈ ప్రమాదం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా బెల్ట్ షాపులుంటే వాటి మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. బెల్ట్ షాపుల్లో 24 గంటలూ విచ్చలవిడిగా విక్రయిస్తున్న మద్యం కారణంగానే రాష్ట్రంలో ఘోరాలు జరుగుతున్నాయని మొత్తుకుంటున్నా ఈ ప్రభుత్వానికి చలనం ఉండటం లేదు. అమాయకుల ప్రాణాలు పణంగా పెట్టి మరీ దోచుకోవడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం మద్యం విక్రయాలు సాగిస్తోంది. వేలాపాలాలేని విచ్చలవిడి మద్యం విక్రయాల ద్వారా రాష్ట్రంలో శాంతిభద్రతలు కూడా అదుపుతప్పాయి. మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కూడా తెలుగుదేశం నాయకుల జేబుల్లోకి చేరుతోంది. కర్నూలు బస్సు ప్రమాదాన్ని ఇప్పటికైనా ప్రభుత్వం ఒక గుణపాఠంగా భావించి బెల్ట్ షాపులను రద్దు చేయాలి.

# సీతారామపురంలో వైసీపీ కోటి సంతకాల సేకరణ. .







**సీతారామపురం అక్టోబర్ 26(ప్రజా జ్యోతి న్యూస్)** ప్రభుత్వ వైద్య విద్య రంగాన్ని కూటమి ప్రభుత్వం పేదలకు దూరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆదివారం సీతారామపురం లో నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ వింగ్ జాయింట్ సెక్రెటరీ పాలగిరి ముద్దుకృష్ణమరాజు నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారం సీతారామపురం మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి సూచనల మేరకు సీతారామపురం పంచాయతీ పరిధిలోని రాజు గారి వీధి, బీసీ కాలనీ, నారాయణమ్మ పేట ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను పిపిపి విధానం లోకి రావడం వలన పేద మధ్య తరగతి కుటుంబాలకు కలిగే నష్టాలను వివరిస్తూ కూటమి పాలన పేద ప్రజలను చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేస్తూ సంతకాల సేకరణను పాలగిరి ముద్దుకృష్ణమరాజు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు వైద్య విద్యను దూరం చేసి తమ జేబులు నింపుకోవాలనే కుట్ర కోణంతో కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని ప్రవేశపెట్టిందని దీనిని రాష్ట్ర ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఎన్నికల సమయాలలో ప్రైవేటీకరణను వ్యతిరేకిచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ప్రభుత్వ ఆస్తిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పుతూ ప్రైవేటు యాజమాన్యాలకు తొత్తులుగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుసంధానంగా ఉండే ఆసుపత్రులలో ఉచిత వైద్యాన్ని సైతం పేద ప్రజలకు దూరం చేసి పేద ప్రజల ఉసురు పోసుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిపిపి విధానాన్ని కూటమి సానుభూతిపరులే వ్యతిరేకిస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల సేకరణకు మద్దతు తెలుపుతున్నారన్నారు. పార్టీలకతీతంగా పిపిపి విధానాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించి కోటి సంతకాల ఉద్యమంలో భాగస్వాములవాలని ఆయన కోరారు. కూటమి పాలన ఏర్పడిన ఒకటిన్నర సంవత్సరంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కటారి శ్రీనివాసులు, ఏనుగుల రూపేష్, గుండుపల్లి శ్రీను, తిరుపతయ్య, పవన్ కుమార్, నారాయణరాజు, నవీన్, షబ్బీర్, జమీర్ సునీల్, సురేష్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం

**జి.కొండూరు:( అక్టోబర్ 26 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం కేంద్రంలో గ్రామానికి చెందిన అన్నం సత్యనారాయణ కుమారుడు అన్నం నాగరాజు అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబానికి మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ సహకారంతో మట్టి ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరావు (బుల్లి), అందజేసి, పజ్జూరు జగన్ శాంతి నగర్ నుచి మార్చురీ బాక్స్ తెప్పిచి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజవాడ గణపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

## తాగి వాహనాలు నడిపితే తల పొగరు దించడం ఖాయం......

**తల్లిదండ్రులు తస్మా జాగ్రత్త..... మైనర్ బాలులకు వాహనాలు ఇస్తే నేరం మీదే.....!!**



**నాయుడుపేట అక్టోబర్ 26(ప్రజా జ్యోతి న్యూస్)** తిరపతి జిల్లా, నాయుడుపేటలో ఆదివారం సాయంత్రం తుమ్మూరు సమీపంలో అర్బన్ సీఐ బాబి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ బాబీ మాట్లాడుతూ ప్రమాదాలు నియంత్రణలో భాగంగా వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుంది... వాహనదారులు మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు... ఆటో డ్రైవర్ ఆటో కు సంబంధించిన అన్ని పత్రాలు ఫోర్స్ లో ఉంచుకోండి లేదంటే అధిక మొత్తంలో ఫైన్ విధించడం జరుగుతుంది. తల్లిదండ్రులు మీ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్య నేరం అనుకోని ప్రమాదం ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత మీరే ఏం చాల్సి వస్తుంది కనుక పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వద్దు..... అంటూ సీఐ బాబి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్దే కూటమి పాలనకు నిదర్శనం

**– అభివృద్ధి ,సంక్షేమమే ప్రభుత్వానికి రెండు కళ్ళు**

**– శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్దే కూటమి ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమని శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం పంచాయతీ లో కూటమి ప్రభుత్వంలో పంచాయతీల్లో ప్రజల అవసరాలు తీర్చే విధంగా పనిచేసే తత్వం ప్రజలకు అందించే విధానం రూపొందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అన్నారు. ఏడు నియోజకవర్గంలో ఆచరించే విధానం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు , ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు నియోజకవర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మండలం పిట్ట పాలెం గ్రామంలో చేపడుతున్న మంచి నీటి ట్యాంకును ఆదివారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను శరవేగంగా పూర్తి చేయాలని , ప్రతీ ఇంటికి మంచినీటిని అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో పేరుకే సంక్షేమం ,అభివృద్ధి శూన్యం అన్నట్లుగా పరిపాలన సాగిందన్నారు. జగన్ పాలనలో తీవ్ర అసంతృప్తిని ఎదుర్కొన్న ప్రజలు కూటమి పాలనలో సంతోషంగా ఉన్నారని తెలిపారు. అభివృద్ధి ,సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం అందరి మన్నలను పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ దుర్యోధన , కాంట్రాక్టర్ సుకుమార్ ,అయ్యప్ప ,వార్డు నెంబర్ అప్పన్న ,గ్రామస్తులు పాల్గొన్నారు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ నిరసన చేపట్టిన ఏలేశ్వరం టౌన్ వైసీపీ శ్రేణులు



**కాకినాడ జిల్లా అక్టోబర్ 26(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీ బాలాజీ చౌక్ సెంటర్ వద్ద నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు సూచనలతో పార్టీ పట్టణ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ నిరసిస్తూ నిరసన చేపట్టారు. బాలాజీ చౌక్ వద్ద చేపట్టిన ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టర్లను ప్రదర్శించారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపాలంటూ వాల్ పోస్టర్లతో నినాదాలు చేపట్టారు. పిపిపి విధానం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి సామంతుల సూర్యకుమార్, జిల్లా అధికార ప్రతినిధి సుంకర రాంబాబు,జువ్విన వీర్రాజు,వాగు బలరాం, అలమండ నాగేంద్ర,లోగీసు శేఖర్,దత్తి రాజా,నాగేశ్వరరావు,గొడుగు నాగేంద్ర,రాచర్ల రమేష్, పలువురు వైసీపీ ముఖ్య నేతలు హాజరయ్యారు


## ఉద్యోగుల సమస్యల సాధనకై నిరంతరం కృషి రాష్ట్ర ఉద్యోగుల సంఘం




**అక్టోబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** స్థానిక హొమస్ పేటలోని స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్. నేడు తమ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ మొదటి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలి. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులందరికీ ప్రొబేషన్ డిక్లరేషన్ తరువాత రావలసిన రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి, అలాగే గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగస్తులకు సబ్ ఆర్డినేట్ సర్వీసు రూల్స్ ఉత్తర్వులను రూపొందించేలా ఏర్పాటు చేయాలి. ప్లానింగ్ డిపార్ట్మెంట్లో అన్ని కేటగిరీల ఖాళీలను రిక్రూట్మెంట్ మరియు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి. కాంట్రాక్టు ఉద్యోగస్తుల క్రమబద్ధీకరణలో భాగంగా 2000 సంవత్సరంలో కాంట్రాక్టు లెక్చరర్లుగా నియమితులైన అధ్యాపకులను జీవో నెంబర్.114 ప్రకారం క్రమబద్ధీకరించాలి. సిపిఎస్ రద్దుచేసి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలి. సిపిఎస్ ఉద్యోగులకు డి.ఏ బకాయిలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. చర్చించిన అంశాల మీద ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇంజా సోమశేఖర రెడ్డి, ఉపాధ్యక్షులు కల్లె గరుడాచలం, రాష్ట్రప్రధాన ప్రధాన కార్యదర్శి సాయికుమార్, కార్యదర్శి టి.కిరణ్, కోశాధికారి బండిపుల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు పోలు నాగేంద్ర రెడ్డి,యం.వెంకట సుబ్బయ్య,పి.దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే అక్కమాంబ పేరంటాల తల్లి బోణం ఉత్సవాలు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పిలిస్తే పలికే తల్లి, కోరిన కోర్కెలు తీర్చే పొందూరు అక్కమాంబ పేరంటాలు తల్లి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణను తలపించే విధంగా బోనాలు పండుగ జరుపుకోవడం ఇక్కడ తరతరాల ఆనవాయితీ. ప్రతి ఏడాది కార్తీక మాసం మొదటి సోమవారం నాడు అక్కమాంబ పేరంటాలు తల్లి కన్నవారు ఇల్లైన రామ్మూర్తి నాయుడు వీధి నుండి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ, సుగంధ పరిమళించే సువాసనలతో, తల్లి గళ్ళు గళ్ళు నా, జల్లు జల్లునా గర్భగుడికి చేర్చే కార్యక్రమం వైభవంగా జరుగుతుంది. పల్లె పల్లె ప్రాంతాల నుండి సుధీర ప్రాంతాల నుండి అక్కమాంబ పేరంటాల బోనాలు దర్శించుకోవడానికి జన సంద్రంగా కదలి వస్తారు. అక్కమాంబకు ప్రీతికరమైన కార్తీక మాసం మొదటి సోమవారం నాడు రాష్టేతార ప్రాంతాల నుండి సైతం భక్తులు కదలి వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ ప్రాంత ప్రజలు అక్కమాంబ పేరు కలిసి వచ్చే విధంగా తమ ఇంటిలో పుట్టిన బిడ్డలకు అక్కమాంబ, అక్కప్ప, అక్కమ్మ, అక్కల నాయుడు, అక్కయ్య అనే నామకరణాలతో నిత్యము పిలుచు కుంటుంటారు. ఈ గ్రామంలో ఏ ఇంటిలో బిడ్డకు జ్వరం వచ్చినా ముందుగా ఆ పేరంటాలు తల్లి పసుపును తీర్థగా ఇవ్వటం ఇక్కడ ఆనవాయితీ, అక్కమాంబ పేరంటాలు తల్లి బోణం ఉత్సవాలు నిర్వహణ కుల మత భేదాలకు అతీతంగా అందరూ సంయుక్తంగా హితోదిక ధన సహాయంతో నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలు పురస్కరించుకొని కదలి వచ్చిన భక్తులందరికీ గ్రామ ప్రజా సంఘాలు సౌజన్యంతో దైవ ప్రసాదాన్ని పంపిణీ చేస్తారు. ఈ పూడమి పై ఏ ఇంటిలో వివాహము జరుపుకోవాలన్నా ముందుగా అమ్మ తల్లికి పసుపు కుంకాలు ఇచ్చిన మీదటి వివాహ ముహూర్తం పెడతారు. అమ్మ కరుణా కటాక్షాలతో ఇక్కడ అష్ట ఐశ్వర్య ఆయురారోగ్య సుఖ సంతోషాలతో ఉంటున్నట్లు పుడమి ప్రజల నమ్మకం, కులాలు ఎన్నున్నా, మతాలు ఎన్ని ఉన్నా, మనమంతా ఒక్కటే అని చాటి చెప్పే రీతిలో ఈ ఉత్సవాలు జరుపుకోవటం ఆనవాయితీ, భోణా ఉత్సవాల్లో భక్తులు పాల్గొని పేంటాలు తల్లి తీర్థప్రసాదాలు స్వీకరించి కృపకు పాత్రుడు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు. ఆలయ గర్భగుడికి విద్యుత్తు అలంకరణ వైభవంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా అమ్మ తల్లి సేవలో పునీతులై ప్రజలు సేవలందిస్తున్నారు.

# మొంథా తుఫాను నేపథ్యంలో కడప జిల్లా విద్యాశాఖ అన్ని పాఠశాలల యాజమాన్యములకు సూచనలు

**అక్టోబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** వై ఎస్ ఆర్ కడప జిల్లా లోని ఉప విద్యాశాఖ అధికారులకు, మండల విద్యాశాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు తెలియజేయడం ఏమనగా, 'మంతా' తుఫాను హెచ్చరికల దృష్ట్యా గౌరవ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం వై ఎస్ ఆర్ కడప జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు 27, 28 అక్టోబర్, 2025 తేదీలలో విద్యార్థులకు సెలవులు ప్రకటించబడినవి. ఉపవిద్యాశాఖాధికారులు అలాగే మండల విద్యాశాఖాధికారులు అందరూ కూడా మీ మండల పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసుకొని మండల విద్యాశాఖాధికారులు 1 మరియు 2 ఇద్దరు కూడా 24 గంటలు అందుబాటులో ఉండవలెను. అలాగే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరూ అందుబాటులో ఉంటూ మండల విద్యాశాఖాధికారులకు సహకరించవలెను డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ , మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ మరియు హెడ్మాస్టర్ లకు ఎవరికి ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవు. అధికారుల అనుమతి లేకుండా ప్రధానకార్యాలయం దాటి వెళ్ళకూడదు. ఉప విద్యాశాఖ అధికారులకు, మండల విద్యాశాఖ అధికారులు తమ కార్యాలయాల్లో సిబ్బంది తో సహా అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమాచారాన్ని జిల్లా ఆఫీసుకు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు చేరవేయవలెను. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ మూడు రోజుల్లో ఇంటి వద్ద సురక్షితంగా ఉంచి, బయటకు పంపకుండా జాగ్రత్త వహించవలసినది. ఈ విధంగా తగు సూచనలను విద్యార్థులకు అందించగలరు. కేజీబీవీ, మోడల్ పాఠశాలల, ఏ పి రెసిడెన్షియల్ హాస్టల్ విద్యార్థులను సంబంధిత పాఠశాల ప్రిన్సిపాళ్లు/ఉపాధ్యాయులు జాగ్రత్తగా చూసుకోవాలి. అత్యవసర పరిస్థితులదృష్ట్యా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజన సిబ్బంది పాఠశాల లో అందుబాటులో ఉండాలి. అవసరమైన సరుకులు కూడా అందుబాటులో ఉంచుకొనవలెను. సెల్ ఫోన్ కూడా ఛార్జింగ్ లో పెట్టుకొని(పవర్ బ్యాంకు కూడా దగ్గర ఉంచుకోండి) అధికారులు ఫోన్ చేసినప్పుడు వెంటనే స్పందించవలసి ఉంటుంది. అవసరాన్ని బట్టి ఉపాధ్యాయులు కూడా అందుబాటులో ఉండవలెను. పాఠశాల తాళాలను ప్రజల అవసరార్థం అందుబాటులో ఉంచవలెను. ఐ.ఎఫ్.పి ప్యానెల్ బోర్డు, స్మార్ట్ టీవీ లను జాగ్రత్త పరచవలెను. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు సురక్షితంగా పాఠశాలలకు చేరుకుని బాధ్యతలు నిర్వహించవలసి ఉంటుంది. –జిల్లా విద్యాశాఖాధికారి, వై ఎస్ ఆర్ కడప జిల్లా


# ప్రభుత్వానికి చెడ్డపేరు చేస్తున్న హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని పత్రిక ద్వారా కలెక్టర్ ను కోరిన హరి ప్రసాద్ యాదవ్





**గుంతకల్లు ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తరుణంలో కూటమి ప్రభుత్వా నికి చెడ్డ పేరు తెస్తున్న విడపన కల్లు ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని పత్రితుల ద్వారా విన్నవించిన గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్. హరి ప్రసాద్ యాదవ్ ఈ సందర్భంగా హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి విడపనక ల్ ఏపీ మోడల్ స్కూల్ బాలిక ల వసతి గృహం నందు విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థి నుల తల్లిదండ్రుల నుండి అనేక ఫిర్యాదులు నాకు అందడం జరిగింది. అలాగే పత్రికల్లో వస్తున్న వార్తల ఆధారంగా నేను 26- 10- 2025న ఆదివారం మధ్యా హ్నం విడపనకల్ లోని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ ను సందర్శించేందుకు వెళ్లగా అక్కడ విధుల్లో ఉండా ల్సిన వార్డెన్ లేకపోవడం నేను గేటు బయట నుండే విద్యార్థి నిల సమస్యలు అడిగి తెలుసు కోవడం జరిగింది. ముఖ్యంగా కడుపునిండా అన్నం పెట్టడం లేదని మంచి నీళ్లు ఇంటి దగ్గర నుంచి తెచ్చుకోమని వార్డెన్ చెబుతు న్నారని నీళ్ల చికెన్ రెండు పీసులు ఇస్తున్నారని ప్రశ్నిస్తే నానా బండ బూతులు తిడుతున్నారని టాయిలెట్లు మరియు సింక్ బ్లాక్ అయిందని సీసీ కెమెరో లు వున్న పని చేయకపోవడం హాస్టల్ కు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల రాత్రిపూటలో భయభయంగా ఉండాల్సి వస్తుందని రాత్రి వేళల్లో మరియు పగలు వార్డెన్ మరియు పార్ట్ టైం టీచర్ రావటంలేదని వారి ఇష్టము వచ్చినప్పుడు వచ్చి వెళ్లిపోతా రని నరకం అనుభవిస్తున్నా మని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తపరిచారు. నేను వార్డెన్ కి అనేకసార్లు ఫోన్ చేయగా ఒకసారి మేడమ్ ఫోన్ ఎత్తి ఆమె నేను అందుబాటులో లేను మీరు మరోసారి సారి రండి అని పొంతన లేని సమాధానం చెప్పారు. టిడిపి, జనసేన,బిజెపి కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న తరుణంలో ప్రభుత్వనికి చెడ్డ పేరు తెస్తున్న వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ ని పత్రితుల ద్వారా కోరడం జరిగింది. ఇందులో అంగన్వాడి టీచర్లు పాల్గొనడం జరిగింది.

## మొంథా తుఫాను ప్రభావం పట్ల రైతులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** మొంథా తుఫాను ప్రభావం పట్ల రైతులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దాపురం ఆర్డీఓ శ్రీరమణి అన్నారు. ఆదివారం కిర్లంపూడి మండలం పరిధిలోని ఏలేరు కాలువ వెంబడి గత వరదల వల్ల పడిన గండ్ల ప్రదేశాలను, ముక్కొల్లు బెడ్ రెగ్యూలేటర్ ను,రాజుపాలెం గ్రామంలో ఉన్న ఏలేరు వంతెనను,వీరవరం,రామకృష్ణపురం గ్రామాలలో ఏలేరు పరివాహక ప్రాంతాలను ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు,మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి,తహసీల్దార్ జె చిరంజీవి,ఎంపీడీఓ బావిశెట్టి హరికృష్ణ,పలువురు నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఏలేరు గట్ల పటిష్టతకు తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ రాబోయే వరద విపత్తుని ఎదుర్కోవడానికి నీటిపారుదల శాఖ అధికారులు,రెవెన్యూ శాఖ అధికారులు,వ్యవసాయ శాఖ సిబ్బంది,పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది,పోలీస్ శాఖ సిబ్బందితో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సిద్ధంగా ఉండటమే కాకుండా,రైతులకు ప్రజలకు అండగా ఉండాలన్నారు. ఏలేరు కాలువ ముంపు ప్రదేశాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రైతులు పంటలు నష్టపోకుండా పలు సలహాలు సూచనలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కొల్లు సర్పంచ్ జ్యోతుల రాంబాబు, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ,నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాసరావు,మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి,గొడే దొరబాబు,మండల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ఆకుల సురేష్,రెవెన్యూ సిబ్బంది, నీటిపారుదల శాఖ సిబ్బంది, వ్యవసాయశాఖ సిబ్బంది, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## మిక్కిలినేని గౌతమి జ్ఞాపకార్థం




**(ప్రజా జ్యోతి.):అక్టోబర్ 26** కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం కలిగిరి పట్టణంలోని ఎం.ఆర్.ఓ కార్యాలయం సమీపంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. యు.ఎస్.ఏ అట్లాంటా వాస్తవ్యులు కీశే మిక్కిలినేని గౌతమి గారి జయంతిని పురస్కరించుకుని, ఆమె జ్ఞాపకార్థంగా ఈ సేవా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, పిల్లలు పాల్గొని భోజనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా భోజనం వడ్డించి, ప్రజలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ,ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయి. మిక్కిలినేని గౌతమి గారి జ్ఞాపకార్థం ప్రజలకు సేవ చేయడం నిజమైన మానవతా ధర్మం," అని పేర్కొన్నాను. అలాగే కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రజల కోసం నిరంతరం విద్య, ఆరోగ్యం, సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండం

**అక్టోబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** గడిచిన 6 గంటల్లో గంటకు 5 కి.మీ వేగంతో కదిలిన తీవ్రవాయుగుండం. మరో 12 గంటల్లో నైరుతి, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో తుపానుగా బలపడుతుంది. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం. ప్రస్తుతానికి చెన్నైకి 770 కి.మీ, విశాఖపట్నంకి 820 కి.మీ, కాకినాడకి 810 కి.మీ దూరంలో కేంద్రీకృతం. రేపు కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి, అనకాపల్లి, తూర్పు గోదావరి భారీ నుంచి అతిభారీ వర్షాలు. ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో భారీ వర్షాలు. ఎల్లుండి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఏఎస్ఆర్, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు. కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు. బలమైన ఈదురుగాలులు వీస్తాయి. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలి. అప్రమత్తంగా ఉండాలి. -ప్రఖర్ జైన్, ఎండీ, విపత్తుల నిర్వహణ సంస్థ.

## ఘనంగా తెదేపా మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేంద్ర గౌడ్ జన్మదిన వేడుకలు



**గుంతకల్లు అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):** స్థానిక తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జితేంద్ర గౌడ్ పుట్టినరోజు వేడుకలు టిడిపి కార్యకర్తలు, అభిమానులు మధ్య జితేందర్ గౌడ్ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆయనకు పలువురు తెదేపా శ్రేణులు మరియు శ్రేయోభిలాషులు, రామగౌని అభిమానులు శాలవాలు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తే దే పా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పేదల వైద్య ఖర్చులకు వసుధ పౌండేషన్ 20 వేలు ఆర్థిక సాయం.



**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 26.** చింతపర్రు గ్రామానికి చెందిన రావి పెద్దింట్లు బత్తిన రామలక్ష్మి కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఉన్నారు. ఇద్దరూ నిరుపేదలు కావడంతో వైద్య ఖర్చులకోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. నిరుపేదలైన ఇద్దరు అనారోగ్య బాధితులకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు ఫౌండేషన్ తరపున ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున చెక్కులను మంజూరు చేశారు. ఆ చెక్కులను ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు చింతపర్రు గ్రామ సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు చేతుల మీదుగా బాధితులకు ఆదివారం అందజేశారు. పేదలకు ఆర్థిక సాయం అందించడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు అన్నారు. ఇటీవల కాలంలో గ్రామంలో దీర్ఘకాలికంగా అనారోగ్యానికి గురై వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న అనేకమంది నిరుపేదలకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు ఆర్థిక సాయం అందించటం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి పేద రోగులకు వసుధ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక చేయూతనిచ్చి అండగా నిలవడంలో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ బుద్ధరాజు ఎంతో కృత నిశ్చయంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజుకు గ్రామ సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు, గ్రామ పెద్ద కట్టె ముక్కల వెంకటేశ్వరరావు, సాయం అందుకున్న బాధితులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకే ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి.





**రుద్రవరం అక్టోబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్** .... మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని).తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకే (క్వింటాల్‌కు రూ. 2400) ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని ఆళ్లగడ్డ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామ సమీపంలో భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల దెబ్బ తీవ్రం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మొక్కజొన్న పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. పంటల్లో మొలకలు వచ్చి, గింజల రంగు మారిపోయిందని, రైతులు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి. కేంద్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 2400 మద్దతు ధర ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభం కాలేదని గంగుల నాని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుల గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తేమ, మొలకలతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలి మొలక వచ్చిన గింజలైనా, తేమ (మాయిశ్చర్) ఉన్న పంటలైనా సంబంధం లేకుండా ప్రతి గింజనూ మద్దతు ధరకే కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందని గంగుల నాని స్పష్టం చేశారు. “ఇలా చేయకపోతే రైతులు పూర్తిగా కూలిపోతారు” అని ఆయన హెచ్చరించారు. పెట్టుబడులు సగం కూడా తిరిగి రావడం లేదు రైతులు ఎకరాకు రూ. 25,00030,000 వరకు ఖర్చు పెట్టినా, 30 క్వింటాళ్ల దిగుబడి రావాల్సింది 15 క్వింటాళ్లకే తగ్గిపోయిందని ఆయన చెప్పారు. ప్రస్తుతం దళారులు కేవలం రూ. 16001700లకే పంటను కొనుగోలు చేయడానికి చూస్తున్నారని, ఈ రేట్లకు అమ్ముకుంటే రైతులకు పెట్టుబడి సగం కూడా తిరిగి రాదని గంగుల నాని ఆవేదన వ్యక్తం చేశారు. క్రాప్ ఇన్సూరెన్స్‌పై ఆందోళన గతంలో ప్రభుత్వం క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించి, ఇలాంటి సమయంలో రైతులకు మద్దతు ఇచ్చేదని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు బీమా డబ్బులు రాకపోవడంతో పాటు మద్దతు ధర కూడా లేకపోతే రైతులు ఎటు తిరగాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సొంత పొలాల రైతులు మాత్రమే కాదు, కౌలు రైతుల (గొత్తలకిచ్చిన రైతుల) పరిస్థితి మరింత దయనీయంగా ఉందని వ్యాఖ్యానించారు. రైతులకు ఇబ్బంది చేస్తే పోరాటం తప్పదు. కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేసిన తర్వాత కూడా అధికారులు లేదా దళారులు ‘తేమ ఉంది, మొలకలు ఉన్నాయి’ అంటూ రైతులను వేధిస్తే, మేము ఎందాకైనా పోరాడుతాం,” అని గంగుల నాని హెచ్చరించారు. “రైతుల న్యాయం కోసం ధర్నాలు, దీక్షలు చేసినా వెనుకడుగు వేయం” అని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట వైసీపీ సీనియర్ నాయకులుఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ ప్రసాదరెడ్డి, వైసిపి నాయకులు పాణ్యం చంద్ర, పాణ్యం నాగేష్, మాధవ గౌడ్, ముత్తలూరు బద్రి నారాయణ,శూలం ప్రభాకర్, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అర్ధరాత్రి రోడ్డుపై వాహనాలను తనిఖీ చేసిన సీఐ పులి శేఖర్.....





బస్సులన్నీ తనిఖీ చేసి డ్రైవర్లను అప్రమత్తం చేసిన సీఐ....

. వాటర్ బాటిల్ ఇచ్చి దగ్గరుండి డ్రైవర్ల కు మొఖం కడిగించిన సీఐ పులిశేఖర్.

**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి లో గుత్తి,పత్తికొండ రహదారిపై పత్తికొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి శేఖర్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శనివారం అర్ధరాత్రి ఒంటి గంట నుండి తెల్లవారు వరకు తమ సిబ్బందితో కలిసి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రహదారిపై తనిఖీలు నిర్వహించారు. బెంగుళూరు, చెన్నై నుండి రాయచూరు,పూణే, బొంబాయి, మంత్రాలయం తదితర ప్రాంతాలకు వెళ్ళుతున్న వివిధ వాహనాలను తనిఖీ చేశారు. టూరిస్ట్ బస్సులను, దూర ప్రాంతాలకు వెళ్లి లారీలను ఆపి డ్రైవర్లును అప్రమత్తం చేసి వారికి దగ్గరుండి వాటర్ బాటిల్ ఇచ్చిమొఖంను కడిగించారు. ఈ సందర్భంగా సిఐ పుల్లి శేఖర్ మాట్లాడుతూ ప్రమాదాలు ఎవరికీ చెప్పి రావని మనమే తగిన జాగ్రత్త తీసుకోవాలన్నారు. రాత్రి ప్రయాణం డ్రైవర్లు పూర్తి అప్రమత్తంగా ఉండి, నిద్ర సమయంలో కొంత సేపు రెస్ట్ తీసుకొని వాహనాలను నడపాలన్నారు. మనము ఎంత జాగ్రత్తగా ఉన్నా ఎదుటివారి నిర్లక్ష్య కారణంగా ప్రమాదాలు జరుగుతున్నా యని అందుకు ప్రతి డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అర్ధరాత్రి బస్సులను లారీలను ఆపి అప్రమత్తం చేస్తున్న సీఐ పులి శేఖరను ప్రయాణికులు డ్రైవర్లు అభినందించారు.

# 28వ పీపీపీ విధానానికి వ్యతిరేకంగా ర్యాలీని జయప్రదం చేయండి

కూటమి సర్కార్ మెడికల్ కళాశాలల ప్రైవేటికరణ ఆపాలి

పేద, బడుగు బలహీన విద్యార్థులు మీద కక్ష కట్టిన కూటమి సర్కార్



**గుంతకల్లు, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ ఆపాలని వైఎస్ఆర్సిపి స్టూడెంట్ లీడర్ రాష్ట్ర నాయకులు వంశీ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక వైయస్సార్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి వైయస్సార్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నక్కా నారప్ప అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం వైయస్ ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశి యాదవ్, ఏవీఎస్ జిల్లా అధ్యక్షులు వాల్మీకి వంశీ ఎన్ ఎస్ యు వై నియోజవర్గ అధ్యక్షులు అక్షయ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పిపిపి విధానం ద్వారా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను 66సంవత్సరాల వరకు ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికీ కట్టాబేడుతూ పేద మధ్య తరగతి వారికీ ప్రభుత్వ విద్య అందకుండా కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదవటం ఇష్టం లేక ఇలా ప్రైవేట్ వారికీ మెడికల్ కళాశాలలని అప్పజేబుతు న్నదినీ కూటమి ప్రభుత్వం పై ధ్వజంమేత్తారు ప్రైవేటు పరం కాకుండా చేసే ఉద్యమానికి మద్దతుగా నిలవాలని కూటమి ప్రభుత్వం దిగి వచ్చేవరకు విద్యార్థి ఉద్యమాలు బలంగా చేయాలని విద్యార్థులకు విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు.అదేవిధంగా 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపాలి. ప్రభుత్వం వెంటనే పి పి పి విధానాన్ని కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే అన్ని విద్యార్థి సంఘాలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతా మని అన్నారు. ఈ కార్యక్రమం లో వైయస్సార్ ఎస్ యు మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ మండల ఉపాధ్య క్షుడు గణేష్ నాయకులు అజయ్ మధు ఎన్ ఎస్ యు ఐ నాయకులు రవి.స్రవంత్. మధుచంద్ర. ఆరిఫ్.లలిత్ ఏవీఎస్ విద్యార్థి నాయకులు వాషిమ్ హమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అధైర్య పడొద్దు



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,అక్టోబర్ 26 :** రాబోయే మొంథ్ తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కోవటానికి రాష్ట ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు ప్రజలు ఎవరూ అధైర్య పడొద్దని ట్రైకార్ చైర్మన్,పోలవరం నియోజకవర్గ ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ ఓ ప్రకటన విడుదల చేశారు.వానలు వచ్చినా, వరదలు వచ్చినా నేను ఉన్నాను అంటూ ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటానని శ్రీనివాస్ తెలిపారు. గోదావరి వరదలు వచ్చినప్పుడు ప్రజలను ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి టన్నుల కొద్దీ కూరగాయలు పంచిన ఘనత ఉందని గుర్తు చేశారు.రైతులకు అండగా ఉంటానని,నియోజక వర్గంలో ఎవరికి ఏ ఇబ్బంది రాకుండా చూడాలని నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.తుఫాన్ తీవ్రంగా ఉన్నందున అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని,ప్రజా సేవే లక్ష్యంగా అందరూ ముందుండి తుఫాన్ ను ఎదుర్కోవాల్సి అవసరం ఉందని తెలిపారు.తుఫాన్ తీవ్రతను బట్టి నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వానికి నివేదిక అందించి ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రకటన ద్వారా తెలిపారు.

## బాపట్లలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వాక్‌థాన్



**బాపట్ల అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బాపట్ల జిల్లా పోలీస్ శాఖ, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ గుంటూరు సంయుక్తంగా ఆదివారం వాక్‌థాన్ కార్యక్రమం నిర్వహించింది. పాత నందాయపాలెం నుండి కర్లపాలెం ఆర్యవైశ్య కళ్యాణ మండపం వరకు సాగిన వాక్‌థాన్‌లో సుమారు 500 మంది విద్యార్థులు, పోలీసులు, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి ఏఆర్ డీఎస్పీ పి. విజయ సారధి సారథ్యం వహించారు. కర్లపాలెం, చింతలపాలెం, రాజుపాలెం, ప్యార్లీ తదితర పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పోలీస్ అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి పోలీస్ సిబ్బందికి ప్రేరణగా నిలుస్తాయని, వారి సేవలను స్మరించుకోవడం సమాజపు బాధ్యతగాభావించాలన్నారు. యువతలో సేవా భావం పెంపొందించే ఉద్దేశంతో వాక్‌థాన్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.తదుపరి ఆస్టర్ రమేష్ వైద్యులు సిపిఆర్ పద్ధతి, దాని ప్రాముఖ్యతపై ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మానవతా సంస్థ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తనుగుంట్ల వెంకట సుబ్బయ్య, హాస్పిటల్ చీఫ్ డాక్టర్ భరత్, డాక్టర్ సురేష్ తదితరులు సహకరించారు.

## కర్నూలు బస్సు ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

- తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేంద్ర గౌడ్



**గుంతకల్లు అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):** గత కొద్దిరోజులు క్రిందట కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ఘోర అగ్ని ప్రమాద ఘటన జరిగిందన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని గుంతకల్లు మాజీ శాసన సభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ పేర్కొన్నారు. ప్రమాదంలో 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారాన్ని కల్గించింది. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యు లకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను.ఈ విషాద సమయంలో బాధిత కుటుం బాలకు మనో ధైర్యాన్ని కల్పించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారు సత్వరం కోలుకోవాలని కోరుకుంటు న్నాను. అదేవిధంగా వారికి మెరుగైన వైద్యం, ఆర్థిక సహాయం, బీమా అందించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వనికి ధన్యవాదములు తెలియజే స్తూ, మరణించిన వారి ఆత్మ శాంతించాలని జితేంద్ర గౌడ్, పవన్ గౌడ్,అనిల్ గౌడ్, పలువురు తెదేపా నేతలు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండండి, పుకార్లు నమ్మవద్దు

౨ కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్



**బాపట్ల అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా ప్రజల భద్రత అత్యంత ప్రాధాన్యమని బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్. పేర్కొన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తుఫాన్ పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అధికారిక సమాచారం కోసం మొబైల్ ఫోన్లను ఛార్జ్ చేసి ఉంచుకోవాలని, అత్యవసర హెచ్చరికల కోసం ఎస్ఎంఎస్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సోషల్ మీడియా లేదా ఇతర మార్గాల్లో వచ్చే తప్పుడు వార్తలు, పుకార్లను నమ్మవద్దని, భయాందోళన చెందకుండా ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.విద్యుత్ సరఫరా విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధాన స్విచ్‌ను ఆఫ్ చేసి ఎలక్ట్రిక్ ఉపకరణాలను ప్లగ్ నుండి తీసేయాలని, తెగిపోయిన తీగలు, స్తంభాలను తాకరాదని హెచ్చరించారు. పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు వంటి ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు.తాగునీరు, చెడిపోని ఆహారం, మందులు, టార్చ్, బ్యాటరీలు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు, ముఖ్య పత్రాలు వంటి అత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. మత్స్యకారులు సముద్రం లేదా వాగుల్లో చేపల వేటకు వెళ్లకూడదని, అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 08643-220226 కు సంప్రదించాలని సూచించారు.పశువులు, పెంపుడు జంతువులకు కట్టిన తాడులు విప్పి వదిలేయాలని, గర్భిణీ స్త్రీలు జాగ్రత్తగా ఉండాలని, సమీప పీహెచ్‌సీలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

# చింతకొమ్మదిన్నె మండలంలో ఉచిత వైద్య శిబిరాలు విజయవంతం...




" చింతకొమ్మదిన్నె మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం నాడు ఉచిత వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి..
నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ వైద్యులు ఈ శిబిరాల్లో సేవలందించారు...

**చింతకొమ్మ దిన్నె అక్టోబర్ 26(ప్రజా జ్యోతి న్యూస్)** ఈ శిబిరాలు ఇప్పెంట హరిజనవాడ, రసూల్‌పల్లి హరిజనవాడ, పబ్బాపురం హరిజనవాడ, బుగ్గలపల్లె హరిజనవాడ గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు కొనసాగాయి. స్థానిక ప్రజలు ఉచితంగా ప్రాథమిక వైద్య పరీక్షలు, డెంగ్యూ, మలేరియా వంటి రక్తపరీక్షలు మరియు ఇతర సాధారణ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరాల ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణ ప్రాంత ప్రజలకు సమీపంలోనే నిపుణ వైద్య సేవలు అందించడం, ఆరోగ్య అవగాహన పెంపు, మరియు అవసరమున్న వారికి తక్షణ చికిత్స కల్పించడం. దాదాపు 15 గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందారు. పెద్ద ఆసుపత్రులకు వెళ్లలేని గ్రామీణులు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. నెలకోసారి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే గ్రామ ప్రజలకు మరింత మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. బుగ్గలపల్లెలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్. సభ్యులు బుగ్గలపల్లె కిరణ్ కుమార్ రెడ్డి, ఎదురూరు బాబు, గూడ ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ గంపల నాగముని, ఎదురూరు వెంకటసుబ్బయ్య, గుడిసె రవి, బిట్టి వెంకటేష్, వి.ఆర్.ఓ. లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు

# దేవుడు ఎక్కడున్నాడో చెప్పండి అయ్యా..





ఒక్కరినైనా ఇవ్వమని మొక్కుతా..! అనూష తల్లి ధనమ్మ.. ఆర్తనాదాలు..
బస్సు ప్రమాదంలో అగ్నికి ఆహుతైన మృతదేహాలు గోళ్ల వారి పల్లి గ్రామానికి చేరిక..!
గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ తో జరిగిన సంఘటనలు చెబుతూ బోరున విలపించిన కుటుంబ సభ్యులు..!
శోకసముద్రంలో మునిగిపోయిన గోళ్ల వారిపల్లె
అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకుంటున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

**వింజమూరు అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** దేవుడు ఎక్కడున్నాడో చెప్పండి అయ్యా.. నా బంగారు తమ్ముణ్ణి, నా కూతురు మనవడు, మనమరాళ్ళి బ్రతికించమని వేడుకుంటానని, ధనమ్మ ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారిని పట్టుకొని బోరున విలపించారు. కర్నూలు బస్సు ప్రమాదంలో అగ్నికి ఆహుతైన మృతదేహాలు గోళ్ల వారిపల్లెకు చేరుకునే క్రమంలో ఆదివారం రాత్రి ఎమ్మెల్యే వారి నివాసానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులు జరిగిన పరిణామాలను వివరిస్తూ బోరున విలపించారు. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. గోళ్ల వారిపల్లె గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది. గ్రామానికి పార్థివ దేహాలు చేరుకోవడంతో ఆర్తనాదాలు మిన్నంటాయి. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ అంత్యక్రియల ఏర్పాట్లకు అన్ని సిద్ధం చేసుకోవాలని, దానికి అవసరమైన ఖర్చులు మొత్తం నేనే భరిస్తానని, స్థానిక నాయకులతో తెలిపి ఏర్పాట్లను సిద్ధం చేయించారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచి కుటుంబ పెద్దగా అన్నీ తానై ఎమ్మెల్యే చూసుకుంటున్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ఎమ్మెల్యే దాతృత్వం మరువరానిదని, చుట్టపు చూపుగా కాకుండా, ప్రేమ అభిమానాలు చూపుతూ, బాధలో కుటుంబానికి అండగా నిలిచిన తీరుపై రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసిస్తున్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు అంత్యక్రియలు చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, చాకలి కొండ మరియు గోళ్ల వారిపల్లె నాయకులు బంధు మిత్రులు తదితరులు ఉన్నారు.

# సమరశీల పోరాటాలు యుటిఎఫ్ కే సాధ్యం

-యుటిఎఫ్ నేతలు లక్ష్మీరాజా, మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు.
-యుటిఎఫ్ లో చేరిన పలువురు నాయకులు.

**బద్వేల్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు యుటిఎఫ్ కే సాధ్యమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం పోరుమామిళ్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇతర ఉపాధ్యాయ సంఘాలలో పనిచేస్తున్న నాయకులు యుటిఎఫ్ లో చేరుతున్న సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం యుటిఎఫ్ నిరంతరం పోరాటాలు సాగిస్తున్నదన్నారు. పోరాటాల ద్వారా ఎన్నో సౌకర్యాలను ఉపాధ్యాయ లోకానికి సాధించిపెట్టిన ఘనత యుటిఎఫ్ కే దక్కుతుందన్నారు. పాలకుల విధానాల ఫలితంగా ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలో కొట్టుమిట్టా డుతున్నదన్నారు. ప్రభుత్వం విద్యారంగ నిర్వహణ బాధ్యతలనుండి క్రమేపి తప్పుకుంటున్నదని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వ నుండి రావలసిన ఆర్థిక బకాయిల చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. పాలకులు ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల చిన్న చూపును చూస్తున్నారన్నారు. రాబోయే కాలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేపడతామన్నారు. పోరుమామిళ్ల ప్రాంతంలో యుటిఎఫ్ బలమైన సంఘంగా కొనసాగుతుందని, ఇప్పుడు యుటిఎఫ్ లో చేరుతున్న నాయకుల వల్ల మరింత బలమైన సంఘంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యుటిఎఫ్ లో చేరిన వారికి సముచితమైన స్థానం కల్పిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇతర ఉపాధ్యాయ సంఘాలలో మండల స్థాయి నాయకులుగా కొనసాగుతున్న కొందరు నేతలు తమ సంఘాలలోని పదవులకు రాజీనామా చేసి యుటిఎఫ్ లో చేరారు.ఇతర ఉపాధ్యాయ సంఘాలకు చెందిన నేతలతో పాటు, మెగా డీఎస్సీలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు యుటిఎఫ్ లో చేరారు. పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాలకు చెందిన ఈ. విజయభాస్కర్, కె.గంగరాజు, డి.లక్ష్మీప్రసన్న, ఎస్.కె.మెహతాజ్, కె.ప్రవీణ్ సాగర్, ఎం.శ్రీనివాసులు, జి.ఓబయ్య, డి.ఉమాదేవి, ఎస్.కె.మున్వర్ హుస్సేన్, ఆర్.బాలయ్య, జి.అనిల్, వి.రవీంద్ర తదితరులు యుటిఎఫ్ లో చేరారు. యుటిఎఫ్ లో చేరిన నాయకులకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ లో చేరిన నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఇతర ఉపాధ్యాయ సంఘాలలో పనిచేస్తున్న తాము యుటిఎఫ్ సిద్ధాంతాల పట్ల, విధానాల పట్ల ఆకర్షితులమై చేరామన్నారు. ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పట్ల రాజీలేని సమరశీల పోరాటాలు చేస్తున్న యుటిఎఫ్ లో చేరడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు కుర్రా చెన్నయ్య, సి.వి.రమణ ఎస్.ఎజాస్ అహ్మద్, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కె.ప్రసాద్, జిల్లా మాజీ కార్యదర్శి కె.జోజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమణమూర్తి, బి.ఈశ్వరరావు, మహబూబ్ బాషా, జి.బాల ఓబయ్య, బి.భాస్కర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్ గౌడ్, కొండయ్య, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మెంతా తుఫాను సహాయ కార్యక్రమాల్లో పాల్గొనండి

-యుటిఎఫ్ శ్రేణులకు, ఉపాధ్యాయులకు యుటిఎఫ్ జిల్లా శాఖ పిలుపు.



**బద్వేల్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** మెంతా తుఫాను తీవ్ర రూపం దాల్చినున్నదనే వాతావరణ శాఖ, ప్రభుత్వ హెచ్చరికల నేపథ్యంలో తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన సహకారం అందించేందుకు యుటిఎఫ్ శ్రేణులు, ఉపాధ్యాయులు సిద్ధమవాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్ పాలెం మహేష్ బాబులు కోరారు. తుఫాను సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకొని, ప్రజలకు అండగా నిలవాలని కోరుతూ ఆదివారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం తీవ్ర రూపం దాల్చి మెంతా తుఫానుగా మారిన నేపథ్యంలో రానున్న రెండు రోజులపాటు జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేసినందువల్ల అధికారులతో పాటు, యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు ప్రజలకు నష్టం వాటిల్లకుండా సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. భారీ వర్షాలు, తీవ్ర గాలుల వల్ల గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను, విద్యార్థులను చైతన్యపరచి తుఫాను ప్రభావానికి గురికాకుండా కృషి చేయాలన్నారు. నిరాధారులైన వారికి పాఠశాలల్లో వసతి కల్పించాలని, ప్రభుత్వ అధికారుల సహకారం తీసుకొని మంచినీరు, భోజనం తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యార్థులు చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లకుండా నిరోధించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మెంతా తుఫాను తీవ్రత నేపథ్యంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా చైతన్యం కలిగిన ఉపాధ్యాయ సంఘం నాయకులుగా, ఉపాధ్యాయులుగా ప్రజలకు సహకారం అందించేందుకు ముందుకు రావాలని వారు కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఎస్.ఎజాస్ అహ్మద్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, జిల్లా సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ నేపథ్యంలో శానిటేషన్ సిబ్బంది సిద్ధంగా ఉండాలి

› ఆర్డీవో గ్లోరియా



**బాపట్ల అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా గ్రామ పంచాయతీల్లో శానిటేషన్ కార్యక్రమాలకు అవసరమైన సామాగ్రి, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని బాపట్ల ఆర్డీవో గ్లోరియా సూచించారు.ఆదివారం ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని నందిరాజ తోట పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఆమె, అక్కడ నిల్వ ఉంచిన బ్లీచింగ్, సున్నం వంటి శానిటేషన్ మెటీరియల్‌ను పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు తో కలిసి పరిశీలించారు.తుఫాన్ సమయంలో గ్రామాలు శుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నీటి నిల్వలు ఏర్పడకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలను పాటించాలన్నారు.

## మొంథా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహసిల్దార్ షేక్ ఫజిహా
సీతారామపురం తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు.



**సీతారామపురం అక్టోబర్ 26(ప్రజా జ్యోతి న్యూస్)** భారీ తుఫాను ప్రభావం కారణంగా సీతారామపురం మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ షేక్ ఫజిహా ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే మూడు రోజులలో తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉన్నందున, ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్వలు, వాగులు దాటకూడదని హెచ్చరించారు. కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## కృష్ణాపురం అటవీ ప్రాంతంలో కొండచిలువ సంచారం..



**మర్రిపాడు అక్టోబర్26(ప్రజా జ్యోతి న్యూస్)** మర్రిపాడు మండలం కృష్ణాపురం అటవీ పరిసరాల్లో కొండచిలువ సంచారం కలకలం,పుట్టగొడుగులు కోసం అడవికి వెళ్తే అకస్మాత్తుగా కనిపించడంతో పరుగులు తీసిన గ్రామస్తులు,ఎర్రచందనం తోట తూర్పు వైపు, జామాయిల్ తోట మాలికుంట సమీపంలో కనిపించిన కొండచిలువ,ఓ జింకను మ్రింగుతున్న సమయంలో కాపరులు కేకలు వేయడంతో బయటనికి వాంతి చేసిందని సమాచారం,కృష్ణాపురం, బెడుసుపల్లి గ్రామాల్లో ప్రజల్లో భయాందోళన వ్యాపిస్తోంది. అటవీ శాఖ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజల విజ్ఞప్తి,ప్రాంతంలో మళ్ళీ సంచారం జరగకుండా వెంటనే కొండచిలువను పట్టుకోవాలని విజ్ఞప్తి.

## టీడీపీ మాజీ కౌన్సిలర్ కుమారుడు బోయ రామాంజినేయులు మృతి

సంతాపం తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, టీడీపీ నాయకులు



**ఎమ్మిగనూరు అక్టోబర్ 26(ప్రజా జ్యోతి)**:స్థానిక పట్టణంలోని 17వ వార్డు టీడీపీ మాజీ కౌన్సిలర్ బోయ లక్ష్మి, జయన్నల కుమారుడు బోయ రామాంజినేయులు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రామాంజి నేయులు టీడీపీ కార్యకర్తగా చురుగ్గా పని చేసేవాడు . చిన్న వయసులో ఉన్న కుమారుడుని కోల్పోయిన జయన్న కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి చరవాణిలో జయన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణ టీడీపీ నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్, మాచాని మహేష్, దామా నరసింహులు, మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్ రాందాస్ గౌడ్, మిఠాయి నరసింహులు, దాదా సాహెబ్, మాచాని శివశంకర్, వహిద్, కల్లీముల్లా, కామర్తి మహేష్, బందే నవాజ్, ఇషాక్, అమానుల్లా, తురేగల్ నజీర్, కటారి రాజేంద్ర, చిన్న రంగన్న, నర్సప్ప తదితరులు రామాంజనేయులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి!

ఎమ్మెల్యే వసంత!



**జి.కొండూరు:(అక్టోబర్ 26 ప్రజా జ్యోతి,ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు)**:ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ...మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు దూసుకొస్తున్న మొంథా తుఫాన్ పట్ల ప్రజలతో పాటు అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం నిన్న వాయుగుండంగా బలపడిందన్నారు. ఈ వాయుగుండం పశ్చిమ-వాయవ్య దిశగా పయనించి ఇవాళ తీవ్ర వాయుగుండం రూపాంతరం చెందబోతోందన్నారు. సోమవారం తుఫాన్‌గా మంగళవారం తీవ్ర తుఫాన్‌గా మారి విరుచుకుపడే అవకాశం ఉందన్నారు. అలాగే మంగళవారం సాయంత్రానికి మచిలీపట్నం, కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తోందన్నారు. మొంథా తుఫాన్ హెచ్చరికలతో ఏపీ ప్రభుత్వం ఇప్పటికే అప్రమత్తమైందన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారం ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ ప్రభావిత ఏరియాల్లో విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్టీఆర్ జిల్లాపై మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండడంతో రేపటి నుంచి మూడు రోజులపాటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారన్నారు.మొంథా తుఫాన్ హెచ్చరికతో వైద్యారోగ్యశాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సన్నద్ధమవ్వాలన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రత్యేక కార్యచరణ ప్రణాళికతో ప్రభుత్వ అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆదేశించారు. ఎన్డీఏ కూటమి శ్రేణులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి తగు సేవలను అందించాలని కోరారు.

# తుఫాన్ నేపథ్యంలో బీచ్‌లకు ప్రవేశం నిలిపివేత పటిష్ట బందోబస్తు

**బాపట్ల అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా పరిధిలోని అన్ని సముద్రతీరాలకు తాత్కాలికంగా ప్రవేశాన్ని నిలిపివేసి, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. తుఫాన్ కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా ప్రజలకు భద్రత కల్పించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉంది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తీర ప్రాంతాల వద్ద పోలీస్ అధికారులు ప్రవేశ మార్గాలను మూసివేసి, హెచ్చరికల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్‌లు, రోపులు, జెసిబిలు, క్రేన్‌లు, ట్రాక్టర్లు వంటి అవసరమైన రక్షణ పరికరాలను సన్నద్ధం చేశారు. గాలుల తీవ్రతతో హోర్డింగ్స్ పడిపోవడం, చెట్లు విరిగిపడే ప్రమాదం ఉండడంతో మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారుల సహకారంతో వాటిని తొలగిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు తుఫాన్ పరిస్థితులపై పోలీస్ అధికారులు అవగాహన కల్పిస్తూ, సురక్షిత ప్రాంతాలకు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచిస్తున్నారు. వాగులు, కాలువలు ఉప్పొంగే ప్రదేశాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. రహదారులపై చెట్లు లేదా స్తంభాలు విరిగి పడినప్పుడు ట్రాఫిక్ సాఫీగా కొనసాగేందుకు డోజర్లు, కట్టర్లు సిద్ధంగా ఉంచారు. విపత్తు పరిస్థితుల్లో సమన్వయంగా స్పందించేందుకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు పోలీస్ శాఖ సహాయం పొందేందుకు కమాండ్ కంట్రోల్ నంబర్ 8333813228 ను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు.




# చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం

**1లక్ష సహాయం అందించిన ఉపాధ్యాయులు మద్రి ప్రవీణ్ కుమార్**

**నందవరం అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని హాలహర్వి గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న టీవీఎం చర్చి నిర్మాణానికి ఎమ్మిగనూరు పట్టణంలో నివసిస్తున్న హాలహర్వి గ్రామానికి చెందిన కీ శే మద్రి దేవసహాయం (విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్) కుమారుడు మద్రి ప్రవీణ్ కుమార్ (టీచర్) 1లక్ష రూపాయలు చర్చి నిర్మాణం కొరకు విరాళాన్ని ఆదివారం సంఘ కాపరి జాన్ మోజెష్ మరియు చర్చి సంఘ పెద్దలకు అందజేశారు. విరాళం అందజేసిన ఉపాధ్యాయులు మద్రి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చర్చి నిర్మాణానానికి సహాయం చేయడం దేవుడు ఇచ్చిన తలాంతులు బట్టి అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా సంఘ కాపరి మాట్లాడుతూ మద్రి ప్రవీణ్ లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని మంచితనం, సహాయగుణం కలిగిన వ్యక్తులు కొత్తగా నిర్మిస్తున్న చర్చికి సహాయం చేయాలని అన్నారు. విరాళం అందించిన ఆయన ఇదివరకే లక్ష రూపాయలు, 180 సిమెంట్ బస్తాలు మరలా ఈరోజు రెండవసారి లక్ష రూపాయలు సహాయం చేయడం జరిగిందన్నారు. ఆయనను వారి కుటుంబాన్ని దేవుడు దీవించును అని ఈ సందర్భంగా మద్రి ప్రవీణ్ కుమార్ కు సంఘస్తుల ఎదుట అభినందనలు తెలియజేశారు. విరాళం అందించిన ప్రవీణ్ కు సంఘ పెద్దలు శాలువా కప్పి, పూలమాలవేసి సన్మానించారు. అనంతరం స్థానిక సంఘ కాపరి ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు ఆదాయవృద్ధి దిశగా కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి కీలక కార్యక్రమాలు

**ఏమ్మిగనూరు అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):** ఆచార్య ఎన్.జీ. రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం డైరెక్టర్ డా. జి. శివనారాయణ కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా, జాతీయ ఆహార భద్రతా పథకం కింద రైతులకు వేరుశనగ విత్తనాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. అదే విధంగా, షెడ్యూల్ కులాల ఉపప్రణాళిక కింద ఎంపికైన రైతులకు పనిముట్లు మరియు కోళ్ల పెంపకానికి కోళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం చిన్న రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయంలో విభిన్నతను ప్రోత్సహించడం, మరియు గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేయడం అని పేర్కొన్నారు. తదనంతరం, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు పై ఏర్పాటు చేసిన మూడు ప్రదర్శన క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు నూతన సాంకేతిక పద్ధతుల వినియోగం, నీటి వినియోగ సామర్థ్యం, మరియు కీటక నియంత్రణ చర్యల ప్రాముఖ్యతపై వివరించారు. డా. జి. శివనారాయణ మాట్లాడుతూ" కృషి విజ్ఞాన కేంద్రాలు రైతులకు సాంకేతిక జ్ఞానాన్ని చేరవేస్తూ వ్యవసాయంలో మార్పు తీసుకొస్తున్నాయి. రైతులు ఇలాంటి ప్రదర్శనల ద్వారా నేర్చుకున్న పద్ధతులను తమ క్షేత్రాల్లో అనుసరిస్తే, దిగుబడులు గణనీయంగా పెరుగుతాయి" అని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, రైతులకు పంపిణీ చేసిన వేరుశనగ రకం 1694 (విశిష్ట) గురించి వివరించారు. ఈ రకం అధిక దిగుబడి, సమాన పరిమాణపు గింజలు, తక్కువ గింజతొలుచు నష్టం, మరియు టిక్కా వ్యాధి వంటి సమస్యలకు నిరోధకత కలిగి ఉందని తెలిపారు. అలాగే విత్తన చికిత్స, ఎరువుల వినియోగం, మరియు సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ, " కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి శాస్త్రవేత్తల సలహాలు మా పంటలలో ఎంతో మార్పు తీసుకొచ్చాయి" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మొత్తం 60 మంది రైతులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, యువ నిపుణులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## సంచర్ల పంచాయతీ నాగులకుంట చెరువుకు మరమ్మత్తులు

**రితేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు**

**బద్వేల్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రానికి వాతావరణ శాఖ మొంథా తుఫాన్ ముప్పు పొంచి ఉందని హెచ్చరించిన నేపథ్యంలో బద్వేల్ నియోజకవర్గంలో టీడీపీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆదేశాలతో ఆదివారం నుంచి ప్రభుత్వ అధికారులు తుఫానును ఎదుర్కోవడానికి ముందస్తు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా పోరుమామిళ్ల మండలం సంచర్ల పంచాయతీలోని నాగులకుంట చెరువుకు మొంథా తుఫాన్ తో భారీ వరద నీరు చరితే గండి పడే అవకాశం ఉందని గ్రామస్తులు రితీష్ రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే అధికారులను ఆదేశించి జెసిబితో చెరువు కట్టకు మరమ్మత్తులు చేసి తుఫాన్ నేపథ్యంలో భారీ వరద నీరు చేరిన చెరువు చెక్కుచెదరకుండా ఉండేలా లీకులన్నింటినీ మట్టితో బూడిచారు. చెరువుకు మరమ్మత్తులు చేయమని అడిగిన వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన చెరువుకు మరమ్మత్తులు చేయించిన రితీష్ రెడ్డికి సంచర్ల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## మొంథా తుఫాను నేపథ్యంలో అప్రమత్తమైన జిల్లా పోలీసు శాఖ



**అక్టోబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఎలాంటి పరిస్థితులనైనా ధీటుగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక బలగాలు, బృందాలతో సర్వసన్నద్ధం.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ సూచన నదులు, వాగులు, వంకలు, చెరువుల్లో ఈత కొట్టేందుకు వెళ్లడం ప్రమాదకరం..దయచేసి ఎవ్వరూ ప్రమాదం కొనితెచ్చుకోవద్దు..అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 కు ఫోన్ చేస్తే తక్షణం సహాయక చర్యలు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ వెల్లడి. జిల్లాలో 'మొంథా' తుఫాను నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధమైంది. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ప్రత్యేక బలగాలతో బృందాలను ఏర్పాటు చేశారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో మూడు ప్రత్యేక బృందాలతో పాటు ప్రతి పోలీసు సబ్ డివిజన్ లో ఒక రెస్క్యూ టీమ్ సిద్ధం చేశారు. సహాయక చర్యల్లో పాల్గొనే బృందాలకు అవసరమైన లైటింగ్ సామాగ్రి, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, సహాయచర్యలు నిమిత్తం తాళ్లు, బాటన్ లతో సంసిద్ధంగా ఉంచారు.

## సబ్సిడీపై బుడ్డ శెనగ పంపిణీకి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

**అక్టోబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన బుడ్డ శెనగ విత్తనాలను రైతులకు సబ్సిడీ పై అందజేసేందుకు కొరకు ఆదివారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్రా నాయక్ తెలిపారు. వైస్సార్ కడప జిల్లాకు రబీ సీజన్ లో 37641 క్వింటాల్స్ రాయితీపై రైతులకు పంపిణీ చేయడానికి బుడ్డ శనగ విత్తనాలు కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా 14 మండలాలలో 95 రైతు సేవా కేంద్రాలలో 5801 మంది రైతులు 5403.6 క్వింటాల్ల శనగ విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కేవలం సోమవారం, మంగళవారం వరకు మాత్రమే జరుగుతుందన్నారు. బుధవారం నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉండదని, కేవలం రైతులకు విత్తనం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశం తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## చాగలమర్రి మండలంలో గండి పడిన తెలుగు గంగ కాలువను పరిశీలించిన టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి........





**చాగలమర్రి , అక్టోబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్ )**చాగలమర్రి మండలం డి.వనిపెంట గ్రామ సమీపంలో అధిక వర్షాల వలన 84వ కె.ఎం వద్ద తెలుగు గంగ కాలువకు గండిపడిన విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అక్కడికి వెళ్లి పరిశీలించి చుట్టుపక్కల గ్రామ ప్రజలు మరియు టిడిపి నాయకులతో మాట్లాడడం జరిగింది. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసిన టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి , రాబోవు రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నట్లు ప్రభుత్వం వారు తెలియజేయడం జరిగిందని మంతా తుఫాను ఎక్కువగా ఉన్నట్లు సమాచారం ఉండడంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి.

## బైక్ యాక్సిడెంట్ జరిగి గాయాలు అయిన గంగయ్య నాయుడిని పరామర్శించిన టీడీపీ యువ నాయకుడు

**భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి...........**



**చాగలమర్రి , అక్టోబర్ 26 ( ప్రజా జ్యోతి న్యూస్ )** చాగలమర్రి మండలం డి వనిపెంట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు గంగయ్య నాయుడు గత కొద్ది రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ లో కిందపడి గాయాలు కాగా ఈరోజు వనిపెంట గ్రామం వెళ్లి గంగయ్య నాయుడుని పరామర్శించిన ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు...

## ఎన్టీఆర్ టూ ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం




**బద్వేల్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలోని ఆర్ టి సీ బస్టాండ్ మరియు రోడ్ సైడ్ న వృద్దులకు అనాధలకు ఎన్టీఆర్ టూ ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు ఎన్టీఆర్ ఫాన్స్ మనోజ్, కొంకుల రవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చాలా సవంత్సరాల నుండి చేస్తున్నామన్నారు. ఇక ముందు కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్టీఆర్ కోసం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కర్లకుంట మనోజ్, కొంకుల రవి, రఫీ, మహి ఎన్టీఆర్ ఫాన్స్ పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com